జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 30, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్‌గా కోనేరు హంపి



హైదరాబాద్, మహానాడు: తెలుగు గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి, అద్భుత మైన ఘనత సాధించింది. మహిళల ర్యాపిడ్ చెస్ ఛాంపియ న్‌షిప్‌లో కోనేరు హంపి కిరీటాన్ని కైవసం చేసుకుంది. ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో కోనేరు హంపి విజయం సాధించి ఛాంపి యన్‌గా నిలిచింది.

కోనేరు హంపి పదకొండో రౌండ్‌లో ఇండోనేషియా ప్లేయర్‌ను ఓడించింది. 8.5 పాయింట్లు సాధించి విజేతగా నిలిచారు.

కోనేరు హంపికి ఇది రెండో ప్రపంచ ర్యాపిడ్ చెస్ టైటిల్. 2019లో మాస్కోలో కూడా కోనేరు హంపి టైటిల్‌ను గెలుచుకుంది. గుకేష్ తర్వాత కోనేరు హంపి ద్వారా భారత్‌కు మరో లోక్ చెస్ టైటిల్ రాబోతోంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కోనేరు హంపి రెండుసార్లు ప్రపంచ ర్యాపిడ్ ఛాంపి యన్‌గా నిలిచిన రెండో మహిళ.

# జగన్‌కు సుబ్బారెడ్డి ఝలక్



- అబ్బాయ్ ఆదేశాలకు బాబాయ్ జెల్ల
- గాదె మధుసూదన్‌రెడ్డిని పరుచూరు ఇన్చార్జిగా నియమించాలని జగన్ ఆదేశం
- వెంటనే ఎన్నికల్లో ఓడిన బాలాజీని రంగంలోకి దింపిన సుబ్బారెడ్డి
- కాపు కార్డుతో గాదెకు బాబాయ్ చెక్
- ఆఘమేఘాలపై అమెరికా నుంచి వచ్చిన బాలాజీ
- తాను ఇన్చార్జిగా ఉంటానని జగన్‌కు హామీ
- మండల కమిటీల జాబితా ఇవ్వాలని జగన్ ఆదేశం
- కొద్దిరోజులకే అమెరికా చెక్కేసిన బాలాజీ
- తన తమ్ముడు పనిచేస్తాడని అమెరికా నుంచి సందేశం
- బాపట్లపై ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కన్ను
- జగన్‌ను ముంచేస్తున్న సజ్జల, సుబ్బారెడ్డి, తలశిల, అప్పిరెడ్డి కోటరీ
- నియోజకవర్గ నేతల ఆగ్రహం
- పులివెందుల అదృశ్యశక్తి పార్టీని నడిపిస్తున్నారన్న ప్రచారం

(మార్తి సుబ్రహ్మణ్యం)

**"వైసీపీ అధినేత జగన్ ఎవరిమాట వినడు. తాను చెప్పిందే చేయాలని ఆదేశిస్తాడు. ఆయనకు ఎవరూ ఎదురుచెప్పే ధైర్యం పార్టీలో లేదు. ఆయనకు సలహా ఇచ్చే సాహసం కూడా ఎవరూ చేయరు. ఆయన ఒకమాట చెబితే ప్రభుత్వంలోనయినా, పార్టీలోనయినా జరిగిపోవాల్సిందే".. ఇదీ సొంత పార్టీలో- బయట జగన్ గురించి ఉన్న విపరీతమైన ప్రచారం. కానీ అంతలావు జగన్.. ఇప్పుడు కోటరీకి బందీ అయిన వైచిత్రి.**

అబ్బాయ్ చెప్పినా బాబాయ్ బేఖాతరు చేసి, తన మాట నెగ్గించుకున్నారంటే ఎవరైనా న మ్ముతారా?.. నమ్మరు కదా?!

బట్.. పరుచూరు నియోజకవర్గ ఇన్చార్జి విషయంలో అదే జరిగింది కాబట్టి. సో.. జగన్ గురించి బయట ఎంత బిల్డప్ ఉన్న ప్పటికీ.. ఆయన సజ్జల రామకృష్ణారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, తలశిల రఘురామ్, అప్పిరెడ్డి కోటరీ చేతిలో బందీ అన్నది మరోసారి తేలిపోయింది.

మహానాడు ఫోకస్

పార్టీని మళ్లీ పరుగులు పెట్టించాలన్న లక్ష్యంతో జగన్, ఇటీవలి కాలంలో జిల్లాలపై దృష్టి సారించారు. అందులో భాగంగా బలహీన ంగా ఉన్న జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జిల స్థానంలో బలమైన వారిని నియ మించాలన్నది జగన్ లక్ష్యం. కానీ..పార్టీలో కోటరీగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, తలశిల రఘురామ్, అప్పిరెడ్డితో పాటు, జగన్ వ్యక్తిగత కార్యదర్శి కలసి జగన్ ఆదేశాలు అమలుకాకుండా, ఆయ నను తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఆరోపణలు పార్టీలో వెల్లువెత్తుతోంది.

ఈ కోటరీ.. జిల్లా అధ్యక్షులు,



నియోజకవర్గ ఇన్చార్జిలుగా కొత్తవారు రాకుండా, తమ మాట జవదాటని నేతలనే నియమించేలా చక్రం తిప్పుతున్నారు. ఈ విషయంలో జగన్ వ్యక్తిగత కార్యదర్శి, ఈ కోటరీకి ఇతోధి కంగా సాయపడుతున్నట్లు వైసీపీ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరుచూరు నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో, కాపు సామాజికవర్గానికి చెందిన ఎడం బాలాజీ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. నిజానికి అక్కడ ఇన్చార్జిగా ఉన్న ఆమంచికి సీటు ఇస్తే.. ఆయన తమకు ఏకు మేకు అవుతారని,పైగా ఇక ఆ నియోజకవర్గంపై తన పట్టు సడలిపోతుందని భావించిన వైవి సుబ్బారె డ్డి.. హటాత్తుగా చీరాలకు చెందిన ఎడం బాలాజీకి సీటు ఇప్పించారు. ఆ ఎన్నికల్లో ఆయన టీడీపీ అభ్యర్థి సాంబశివరావు చేతిలో ఓడిపోయారు.

అయితే ఓడిపోయిన తర్వాత పరుచూరు నుంచి దుకాణం సర్దుకున్న బాలాజీ, తిరిగి అమెరికాకు వెళ్లిపోయారు. అప్పటి నుంచి కొద్దిరోజుల వరకూ ఆ నియోజకవర్గానికి వైసీపీ ఇన్చార్జి లేకుండా పోయారు. ఆ క్రమంలో పార్టీ అధినేత జగన్.. పరుచూరు నియోజకవర్గ ఇన్చార్జిగా, మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కుమారుడు గాదె మధుసూదన్‌రెడ్డిని నియమించాలని స్వయంగా ఆదేశించి, ఈ విషయాన్ని సుబ్బారెడ్డికి చెప్పాలని తన మిగతా.. 2లో







## విజయానంద్‌కే దక్కిన సీఎస్

- సర్కారు ఉత్తర్వులు
- సీఎంఓలోకి సాయిప్రసాద్?
- సాయిప్రసాద్‌కు కులమే మైనస్‌గా మారిందా?
- టీటీడీ ఈఓగా మద్దాడ రవిచంద్ర?
- శ్యామలరావుకు కీలక పదవి?



విజయవాడ, మహానాడు: అనుకున్నదే అయింది. కడప జిల్లాకు చెందిన బీసీ సామాజికవర్గ ఐఏఎస్ అధికారి, బీసీ సామాజికవర్గానికి చెందిన విజయానంద్‌కే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి దక్కింది. యాదవ వర్గానికి చెందిన విజయానంద్ నియామకం వెనక బలమైన శక్తులు పనిచేశాయన్న ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుత ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ పదవీకాలం మిగతా.. 2లో

## రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు

- వరదల కాలంలో గోదావరి జలాలను బనకచర్లకు తరలించేందుకు భారీ ప్రాజెక్టుకు రూపకల్పన
- గోదావరిలో వరదల సమయంలో 280 టిఎంసిల నీటిని కృష్ణాడెల్టాకు, సీమకు తరలించేందుకు ప్రణాళిక
- 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- దాదాపు రూ.70,000 - 80,000 కోట్ల ప్రాజెక్టుతో రాష్టానికి జలహారతి
- ఇరిగేషన్ శాఖపై ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి సమీక్ష



అమరావతి,మహానాడు: రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి...రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రణాళి కలను అమలు చేయబోతున్నారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుంది. పోలవరంతో ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం మిగతా.. 2లో

## ఎన్టీఆర్..బాబు.. కమ్మోరికి చేసిందేమిటి?

\- ప్రసాద్

ఎవరయ్యా రామారావు!? ఎవరయ్యా చంద్రబాబు!?
కమ్మ కులానికి అసలేమీ చేశారు వీళ్లు?
అసలు కమ్మ కులానికి వీళ్లు చేసింది ఏంటి
అయినా అసలు కమ్మ కులానికి ఒకడు చేసేదేంది !?





అది ఎవత్తో ఒక వీడియో చేయటం. వీడియోని కొన్ని యూట్యూబ్ చానల్స్ లో ప్రసారాలు, చర్చలు, ఉపదేశాలు, అసలు దానికి తెలీదేమో.. 1830 ప్రాంతం లోనే కమ్మవారు అన్ని రంగాలలో దూసుకుపోయున్నారని.బోకులకి బోకు ఆలోచనలే వస్తాయి!

సంఘంలో కమ్మ కులాన్ని తిట్టడం, దాన్ని కొన్ని బోకు యూట్యూబ్ ఛానళ్ళు పెట్టడం.. దాని మీద చర్చలు ఉపదేశాలు, ఎందుకు మన మీద పడి ఏడుస్తాయో తెలుసా? ఈ గాలి మందని కమ్మోడు చూడ్డం లేదని.అసలు ఒక కులం గురించి ఎగతాళిగా మాట్లాడే వాళ్లు ఒక తల్లికి తండ్రికి పుట్టినోళ్లే కాదు,అది ఏ కులమైనా!

అలాంటి వాటిని చర్చలు పెట్టి సొమ్ము చేసుకునే వాళ్లకి అర్థం కాని విషయం ఏంటంటే, మా మీద అలా కామెంట్లు చేస్తేనే వాళ్ళ నోట్లోకి నాలుగు వేళ్లు వెళ్తున్నాయని. మా మీద బతికే ఆ బోకుల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.విద్య,వైద్య,శాస్త్ర,సాంకేతిక, సాహిత్య,కళా, రాజకీయ, సాంస్కృతిక, పారిశ్రామిక, వ్యవసాయ, లాంటి సమున్నత రంగాలలో మాతో పోటీ పడండి. అలానే మీకు చేతనైతే చక్కగా జ్ఞానాన్ని పెంచుకోని ప్రయోజకులుగా మారండి, సంతోషిస్తా. మీలాగా ఏడవము. అది వదిలేసి అన్నిచోట్లా వీళ్ళే అని ఏడవకండి. దానికి మళ్లీ పార్టీలకి ముడిపెట్టకండి.

రైతు కుటుంబాలు మావే, వ్యవసాయాన్ని నూతన పద్ధతులతో 80 ఏళ్ల క్రితమే అప్పట్లోనే లాభసాటిగా మార్చిన ఘనత మాదే. ఉన్నత విద్యలో తెలుగుదేశం పెట్టక ముందు నుంచే మద్రాసు రాష్ట్రంగా ఉన్నపుడే, విదేశాలకి డాక్టర్లగా వలస వెళ్లిన కీర్తి కూడా మాదే. మద్రాసు రాష్టం ఈనాడు చంద్రగిరి రాజు చెన్నమనాయుడు ఇచ్చిన స్థలం. కాబట్టే చెన్న పట్నం అయింది. ఇది చాలు.. మిగతా.. 2లో



04

కన్హా శాంతి వనంను సందర్శించిన సీఎం




03

ఆ 30 ఏళ్లకు.. జగన్ ముత్తాత!



03

'తెలుగు'పై వైసీపీ సర్కారు ఉక్కుపాదం!



## తిండి పెట్టడం లేదు.. మేం వెళ్లిపోతున్నాం

- విద్యార్థులకు భోజనం పెట్టని కేజీబీవీ పాఠశాల యాజమాన్యం
- హాస్టల్ ముందు విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

నిర్మల్ జిల్లా: మా పిల్లలకు తిండి పెట్టడం లేదని, ఆరోపిస్తూ కేజీబీవీ పాఠశాల హాస్టల్ ముందు తల్లిదండ్రులు నిరసన తెలిపిన ఘటన నిర్మల్ జిల్లాలో ఈరోజు చోటుచేసుకుంది దిలావర్పూర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో భోజనం సరిగా లేదని బాలికలు ఇంటికి వెళ్లారు. వసతి గృహంలో భోజనాలు సరిగా పెట్టడం లేదని, అన్నంలో పురుగులు వస్తున్నాయని, సమయానికి అన్నం పెట్టడం లేదని విద్యార్థులు మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 30, డిసెంబర్ 2024


## విజయానంద్‌కే దక్కిన సీఎస్

(మొదటిపేజీ తరువాయి..)

ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో, విజయానంద్‌ను సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తరు జారీ చేసింది. విజయానంద్ దాదాపు 17 సంవత్సరాల పాటు నిరంతరాయంగా విద్యుత్ శాఖలో పనిచేసిన విషయం తెలిసిందే.

కాగా ప్రస్తుతం సీఎంఓ ముఖ్య కార్యదర్శిగా మద్దాడ రవిచంద్రను టీటీడీ ఈఓగా నియమించనున్నట్లు సమాచారం. నిజానికి ఆయన కూడా టీటీడీ ఈఓ పదవి కోరుకుంటున్నట్లు చెబుతున్నారు. ఆయన స్థానంలో సీఎస్ పదవి దక్కని సాయి ప్రసాద్‌ను, సీఎంఓ ముఖ్య కార్యదర్శిగా నియమించవచ్చంటున్నారు. టీటీడీ ఈఓ శ్యామలరావుకు కీలక బాధ్యత అప్పగించనున్నారు. నిజానికి శ్యామలరావు లడ్డులో కల్తీ ఘటన తర్వాత, తాను రిలీవ్ అవుతానని సీఎంకు చాలాసార్లు చెప్పగా, ఆయన వేచి ఉండమని చెప్పినట్లు అధికార వర్గాల్లో ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆయన కోరిక నెరవేరే సమయం వచ్చింది.

విజయానంద్ పదవీకాలం వచ్చే ఏడాది నవంబర్ నెలాఖరు వరకూ ఉంది.

తర్వాత ఆయన స్థానంలో సాయిప్రసాద్‌ను నియమించి, రిటైర్ అయిన తర్వాత పొడిగింపు ఇస్తామన్న హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన తర్వాత సిసోడియాకు అవకాశం ఇవ్వడం ద్వారా.. ముగ్గురికీ అవకాశం ఇచ్చినట్లు అవుతుందని, సీఎం భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏదేమైనా విజయానంద్ కోసం పనిచేసిన బలమైన శక్తుల కృషి ఫలించిందని ఐఏఎస్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఈ విషయంలో సాయిప్రసాద్‌కు కులం మైనస్‌గా మారిందని టీడీపీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## తిండి పెట్టడం లేదు.. మేం వెళ్లిపోతున్నాం

(మొదటిపేజీ తరువాయి..)

తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు.

దీంతో తల్లిదండ్రులు వచ్చి వసతి గృహం వద్ద ఆందోళన చేస్తూ తమ తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. 350 మంది విద్యార్థులు ఉన్న వసతి గృహం నుండి దాదాపు 250 మంది విద్యార్థులు ఇంటికి వెళ్ళిపోయారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటంతో తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులు ఈ విషయం పై దృష్టి పెట్టకపోవడం వల్ల అన్నంలో పురుగులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు సమాచారం ఇవ్వడంతో తాము వచ్చామని, పిల్లలు వసతి గృహంలో అనారోగ్యం పాలైతే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఈఓ కస్తూరి శంకర్ ఎంత సర్ది చెప్పినా వినకుండా తల్లిదండ్రులు విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లారు. ఇదే విషయంపై కేజీబీవీ ప్రధాన అధ్యాపకురాలని వివరణ కోరగా గత 15 రోజుల నుండి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందరు ఆందోళన చేస్తుండడంతో తాము విధులకు హాజరు కాలేకపోయామని, బోధన బోధనేతర సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నారని అన్నారు.

## జగన్‌కు సుబ్బారెడ్డి ఝలక్

(మొదటిపేజీ తరువాయి..)

వ్యక్తిగత కార్యదర్శికి చెప్పారట.

దానితో రంగంలోకి దిగిన సుబ్బారెడ్డి.. బాపట్ల పార్లమెంటు నియోజకవర్గంలో ఎస్సీ, రెడ్డి, బ్రాహ్మణ ఇన్చార్జిలు ఉన్నారని, ఒక్క కాపు కూడా లేనందున ఆ సామాజికవర్గానికి చెందిన ఎడం బాలాజీకి, పరుచూరు నియోజకవర్గ ఇన్చార్జి ఇవ్వాలని సిఫారసు చేశారట. దానితో జగన్.. అమెరికాలో ఉన్నవాడు అక్కడ ఏం పనిచేస్తాడు? మనం ధర్నా, ఆందోళన కార్యక్రమాలు పెంచ బోతున్నాం కదా? అందుకే గాదెకు ఇద్దాం అని అన్నారట.

దానితో సుబ్బారెడ్డి షాక్ తిని, వెంటనే అమెరికాలో వ్యాపారాలు చేసుకుంటున్న బాలాజీకి ఫోన్ చేసి, అర్జెంటుగా వచ్చి నియోజకవర్గఇన్చార్జి పదవి తీసుకోకపోతే, కొంప కొల్లేరవుతుందని హెచ్చరించారట. దానితో ఆగమేఘాలపై వచ్చిన బాలాజీని, పులివెందులకు తీసుకువెళ్లిన సుబ్బారెడ్డి.. ఇకపై బాలాజీ ఇక్కడే ఉంటారని చెప్పి, ఇన్చార్జి పదవి ఇప్పించారు.

బాలాజీ కూడా తాను ఇకపై ఇక్కడే ఉండి, పార్టీ కోసం పనిచేస్తానని జగన్‌కు హామీ ఇచ్చారట. దానితో 'నువ్వు వెళ్లి మండల కమిటీలు వేసి, ఆ లిస్టు సుబ్బారెడ్డికి ఇవ్వమ'ని ఆదేశించారట. అన్నింటికీ తలూపిన బాలాజీ, కొద్దిరోజులకే మళ్లీ అమెరికాకు తుర్రుమన్నారట. ఫలితంగా మండల కమిటీలు నిలిచిపోయాయి. దానితో మళ్లీ బాలాజీకి, సుబ్బారెడ్డి ఫోన్ చేస్తే.. 'నేను అన్నీ వదులుకుని అక్కడికి వచ్చేస్తే ఇక్కడ నా వ్యాపారాలు ఏమవుతాయి? అందుకే నా తమ్ముడు నియోజకవర్గం చూసు కుంటాడని' చావుకబురు చల్లగా చెప్పారని,పార్టీ వర్గాల సమాచారం.

దానితో పాపం గాదె మధుసూదన్‌రెడ్డి ఎటూ కాకుండా పోయినట్లయింది. ఇటీవల పార్టీ నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆయనను ఆహ్వానిస్తే, ఇంతకూ తాను ఏ నియోజక వర్గానికి చెందిన వాడినో తేల్చాలని చెప్పి, ఆ కార్యక్రమానికి ముఖం చాటేశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

తాజా పరిణామాలతో బాలాజీని పరుచూరు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించి, అక్కడ తన పెత్తనం కొనసాగించాలన్న జగన్ బాబాయ్ సుబ్బారెడ్డి ప్లాన్ బెడిసికొట్టిందట. పరుచూరుకు గాదె ఇన్చార్జిగా వస్తే, ఆయన తన మాట వినడని.. పైగా జిల్లాలో తానొక్కడి పెత్తనం సాగాలి తప్ప, మరొక రెడ్డి పోటీకి రాకూడదన్నది ఆయన వ్యూహమట. అదే బాలాజీ ఇన్చార్జిగా ఉంటే తన పట్టు సడలదన్న ముందుచూపుతోనే, గాదె మధును వెనక్కి నెట్టి బాలాజీని రంగంలోకి దింపారని పార్టీ నాయకులు విశ్లేషిస్తున్నారు.అసలు పార్టీలో జగన్ మాట కంటే, కోటరీ ఆదేశాలే అమలవుతున్నాయన్న నిజం, గతంలో బాపట్ల జిల్లా అధ్యక్ష పదవితోనే స్పష్టమయింది. గతంలో ఇదే గాదె మధుసూదన్‌రెడ్డికి, జిల్లా పార్టీ అధ్యక్ష పదవి ఇస్తున్నట్లు నాయకుల సమావేశంలోనే జగన్ ప్రకటిస్తే..కోటరీ రంగంలోకి దిగి, ఆయనకు బదులు మాజీ మంత్రి నాగార్జునను జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించింది. దానితో జగన్‌దంతా మేకపోతు గాంభీర్యమేనని, అసలు పార్టీని నడిపిస్తున్నదంతా ఆయన కోటరీయేనని ఆ ఘటన నిరూపించింది. ఫలితంగా జగన్ వద్దకు బదులు.. పార్టీ నేతలు కోటరీ నేతలనే కలుస్తున్న వైచిత్రి.

కాగా బాపట్ల ఇన్చార్జిగా ఉన్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి సీటు కింద నీళ్లు తెచ్చి, ఆయన స్థానంలో లేళ్ల అప్పరెడ్డిని బాపట్ల ఇన్చార్జిగా నియమించాలని, కోటరీ రంగం సిద్ధం చే సినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో బాపట్ల నుంచి పోటీ చేయాలన్నది అప్పిరెడ్డి లక్ష్యమట.

ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్చార్జిగా ఉన్న సుబ్బారెడ్డికి, తన సొంత బాపట్ల జిల్లాకు సైతం ఇన్చార్జి పదవి లభించిందంటే ఆయన హవా ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చంటున్నారు. నాయకులకు ఒక్కో జిల్లా మాత్రమే ఇన్చార్జిగా ఇస్తే, సుబ్బారెడ్డికి తన సొంత జిల్లాకు ఇన్చార్జిగా ఎలా నియమిస్తారని నేతలు ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి ప్రకాశంపై తన పట్టు పోకూడదన్న లక్ష్యంతో.. సుబ్బారెడ్డి జిల్లాలో నడిపిస్తున్న రాజకీయాలతో వైసీపీ భూస్థాపితం అవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

సో..పార్టీలో జగన్ డమ్మీనే అని.. అంతా 'పులివెందుల అదృశ్యశక్తి'తో సన్నిహితంగా ఉండేకోటరీ హవానే నడుస్తుందన్న నిజం రెండోసారి నిజమయింది. జగన్ నాయకులందరి ముందు ఫలానా నేతను నియమించాలని ఆదేశించినప్పటికీ, వెంటనే రంగంలోకి దిగే కోటరీ, అందుకు విరుద్ధంగా మరొరిని నియమిస్తోందన్నారు. ఇది అన్ని జిల్లాల్లోనూ జరుగుతోందని సీనియర్లు చెబుతున్నారు. జగన్ గతంలో సీబీఐనుద్దేశించి సీబీఐ కాంగ్రెస్ పంజరంలోకి చిలక అని విమర్శించేవారు. ఇప్పుడు ఆయన పార్టీ నాయకులు.. 'జగన్ కోటరీ పంజరంలోని చిలక' అని ప్రచారం చేస్తున్నారు. వ్యక్తుల పేర్లే మార్పు. మిగిలిన పంజరం డైలాగ్ సేమ్ టుసేమ్ అన్నమాట.

## ఎన్టీఆర్..బాబు.. కమ్మోరికి చేసిందేమిటి?

(మొదటిపేజీ తరువాయి..)

మా జాతి ఘనత చెప్పుకోడానికి. చంద్రబాబు నిక్కర్లు వేసుకొనే టైంలోనే కల్లూరి చంద్రమౌళి ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద నాయకుడు.. అసలు ఆయన పేరు విన్నారా !? ఆయనకి సాటి నిలబడగల నిస్వార్థ నాయకుడు ఉన్నాడా !? 1930 లోనే అవిభక్త మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన బొల్లిన మునిస్వామి నాయుడు గారు..అమరావతి రాజా వెంకటాద్రి నాయుడు గారు. ఎట్టెట్టా?!

రామారావు వచ్చిన తరువాత కమ్మవారు బాగుపడ్డారా!? మీ అమ్మ మొగుడు చెప్పాడా అలాగని?లేదా ఎదురింటి సందులో ఎడ్డోడు చెప్పాడా?

ఎవరయ్యా రామారావు!? ఎవరయ్యా చంద్రబాబు!?

పుల్లెల గోపీచంద్ కి రామారావు బాడ్మింటను నేర్పించారా? కోనేరు హంపి కి వరల్డ్ ఛాంపియన్ టైటిల్ చంద్రబాబు గారు కొనిచ్చారా? త్రిపురనేని గారికి సాహిత్యం లోకేషు బాబు నేర్పాడా?

కొత్త సచ్చిదానంద మూర్తి గారికి తత్వశాస్త్రాన్ని బాలయ్య బాబు నేర్పించాడా? ఆయన పేరు మీద 1950 ల్లోనే అమెరికాలోని ప్రిన్స్ టన్ యూనివర్సిటీలో కట్టిన గ్రంథాలయానికి బ్రాహ్మణి పేరు పెట్టించిందా ? కీరవాణి గారికి సంగీతాన్ని కోడెల గారు నేర్పించారా?

ఇలా చెప్పుకుంటే పది పేజీలు వ్రాయగలం! ఇలా ఎందరో మహనీయులు తెలుగుదేశానికి ముందే ఉన్నారు, తరువాత ఉన్నారు. ఇప్పుడూ ఉంటారు. రేపూ ఉంటారు,

ఉంటూనే ఉంటారు. దేనికంటే కృషిని నమ్ముకున్నోళ్లం!

తెలుగుదేశం అంట,


రామరావు అంట,

చంద్రబాబు అంట!

మా త్రివురనేని,మా గోగినేని రంగా, మా కల్లూరి చంద్రమౌళి ఒకరా ఇద్దరా ఎందరో మహనీయులు..అలాంటి మహనీయులకి రామారావు లాంటి వ్యక్తుల సహకారం అవసరమా?వీళ్లందరూ రామారావు గారు సిన్మాల్లోకి రాకముందే సమాజానికి ఎంతో మేలు చేశారు. మీకు చేతనైతే వాళ్లలాగా కష్టపడి మహనీయులు గొప్పవారు అవ్వండి. సంతోషిస్తాం.మీ లాగా కుళ్లు ఏడుపులు ఏడవము.

అసలు విద్య, వైద్య, శాస్త్ర, సాంకేతిక, సాహిత్య, కళా, రాజకీయ, సాంస్కృతిక, పారిశ్రామిక,

వ్యవసాయ, రంగాలలో కమ్మ వారు లేని రంగం ఉందా






? మీ ఏడుపుకి కారణం అదేనా? అదైతే మేమేమి చేయలేము. దేనికంటే మేము కష్టజీవులం. కష్టపడితేనే ఫలితం దక్కుతుంది అనే సూత్రాన్ని నమ్ముకున్నాం.

దాని ఫలితమే అన్ని రంగాల్లో ప్రయోజకులుగా ఉన్నాం.ఉంటాం. ఉండబోతున్నాం. ఉండే తీరుతాం. ఖండాంతరాల్లో రామారావు కన్నా ముందే ప్రతి రంగంలోను కమ్మవారి పాత్ర ఖచ్చితంగా ఉంది.ఆయన చేసిందేంది మాకు!? ప్రతీ రంగంలో ఉన్న ప్రముఖుల్లో కమ్మవాడే అగ్రభాగాన ఉన్నాడు,ఉంటాడు !? ఇదంతా తెలుగుదేశం కృషా!? అసలు తెలుగుదేశం పుట్టకముందు నుంచే కమ్మవారు ఒక వెలుగు వెలిగారు,అది తెలుసా!?కమ్మ వారంటే ఒక ప్రతిభ, కమ్మ వారంటే ఒక స్వయంకృషి. తెలుగు,తమిళ,కన్నడ సమాజంలో కమ్మవారు చేసిన మేలు ప్రతి రంగంలో స్పష్టంగా కనపడుతుంది. కమ్మవారంటే ఎవరో ఒక సినిమా హీరోనో, లేదా ఇద్దరు ముగ్గురు రాజకీయ నాయకుల సమూహం మాత్రం కాదు.

ఒక డాక్టర్.. ఒక ఇంజనీర్.. ఒక శాస్త్రవేత్త.. ఒక కవి.. ఒక దర్శకుడు.. ఒక స్వతంత్ర సమర యోధుడు.. ఒక









నిర్మాత.. ఒక విప్లవకారుడు.. ఒక పండితుడు.. ఒక రైతు.. ఒక శ్రామికుడు..

ఒక సైనికుడు.. ఒక పాలకుడు.. ఒక క్రీడాకారుడు.. ఒక దేశ భక్తుడు.. ఒక వీరుడు.. ఒక వ్యాపారి.. ఒక వీరనారి.. ఒక ఆజానుబాహుడు.. ఒక నటుడు.. ఒక నటి.. ఒక సంఘ సంస్కర్త..

ఒక మేధావి.. ఒక సంపన్నుడు.. ఒక మంచివాడు..

ఇలా చెప్పుకొంటూ పోతే రాసే ఓపిక నాకుందేమో కానీ చదివి మా గొప్పతనం జీర్ణించుకొనే అంతటి శక్తి మీకు లేదు..ఉండదు కూడా!

కులం లేకుండా రండిరా.వచ్చి చంద్రబాబు గారిని దమ్ముగా ఢీ కొట్టండి. అది చేత కాకపోతే గమ్మున ఆ ఎదురింటి సందులోకి పోయి వాడి తీర్థం తీసుకోండి. కులం జోలికి రావొద్దు...చేతనైతే కుప్పుస్వామి చౌదరి శతకాలు చదువుకోండి. జ్ఞానం పెరుగుతుంది. సమాజానికి మేలు చేయండి హాని కాదు.

## బ్రాహ్మణ నేతలు కనిపించడం లేదా?

- నామినేటెడ్ పదవుల్లో అన్యాయం
- ఇంకా వారిపై గత ప్రభుత్వ కేసులు
- టీడీపీ నేత పొన్నలూరి కిరణ్‌కుమార్ శర్మ ఆవేదన

**ఒంగోలు:** పార్టీ అధికారంలోకి వచ్చి ఏడునెలలయినప్పటికీ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన బ్రాహ్మణ నేతలకు నామినేటెడ్ పదవులివ్వకపోవడం విచారక రమని, టీడీపీ నేత, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కరణాలు-నియోగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొన్నలూరి కిరణ్‌కుమార్ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసి, వైసీపీని నేరుగా ఎదుర్కొన్న బ్రాహ్మణ నేతలు నామినేటెడ్ సమయంలో బ్రాహ్మణులు కనిపించలేదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు జగన్ ప్రభుత్వంపై పోరాడి అనేక కేసులు ఎదుర్కొన్న శిరిపురం శ్రీధర్‌శర్మ, టివి శ్రీరామ్మూర్తి, ఈమని సూర్యనారాయణ, డొక్కా నాథబాబు, కుసుకుమారి సేవలు గుర్తించకపోవడం విచారకరమన్నారు.

ఎన్నికల్లో పార్టీ విజయం కోసం రాష్ట్రమంతటా పర్యటించి, బ్రాహ్మణులతో సమావేశాలు నిర్వహించి, పార్టీని గెలిపించేందుకు కృషి చేసిన వారిని గుర్తించాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఇప్పటిదాకా పార్టీ కోసం పనిచేసి, ఆర్థికంగా-సామాజికంగా నష్టపోయిన వీరిపై, గత జగన్ ప్రభుత్వం పెట్టిన కేసులు ఇంకా కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి వారి సేవలు పార్టీ అధినేత చంద్రబాబుకు కనిపించకపోవడం శోచనీయమన్నారు. ఈసారి నామినేటెడ్ పదవుల్లో క్షేత్రస్థాయిలో పనిచేసి,



జగన్ ప్రభుత్వంలో కేసులు ఎదుర్కొన్న బ్రాహ్మణ నేతలకు పదవులివ్వాలని కిరణ్‌కుమార్ శర్మ సూచించారు.

## రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు

(మొదటిపేజీ తరువాయి..)

జిల్లాలకు పోలవరంతో లబ్ధి చేకూరుతుంది.

అయితే గోదావరి నదిలో వరదల సమయంలో సరాసరి ఏటా 2 నుంచి 3 వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటి నుంచి 280 టిఎంసిలను వరదల సమయంలో తీసుకోవడం ద్వారా... కృష్ణా డెల్టాకు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు సహా ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు లబ్ధి చేకూర్చేందుకు సీఎం చంద్రబాబు కార్యచరణ అమలు చేయబోతున్నారు.

రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్ల కు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగానే గోదావరి వరద జలాలను తరలించడం ద్వారా రాష్ట్రానికి జలహారం కింద అన్ని ప్రాంతాల నీటి అవసరాలు తీర్చనున్నారు. అటు పోలవరం, ఇటు ఈ కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలుగా దీనిపై విస్తృత కసరత్తు చేస్తున్న ప్రభుత్వం...ప్రాజెక్టును కార్యరూపం ఇచ్చే విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుపై ఈ రోజు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

### ప్రాజెక్టు వివరాలు

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టిఎంసిల నీటిని వినియోగించవచ్చు. ఎగువున ఉన్న ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నదికి తగిన విధంగా నీటి ప్రవాహాలు రావడం లేదు. మరో వైపు గోదావరి నదిలో ప్రతి ఏడాది వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది.

ఈ నీటిలో కనీసం 280 టిఎంసిల నీటిని వరద సమయంలో వినియోగించుకోవాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది



నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థ్యంతో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మిస్తారు.

అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, SRBC, నిప్పుల వాగుకు నీళ్ళు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.

### ఇటు కృష్ణా డెల్టాకు..అటు సీమకు...

ఈ ప్రాజెక్టు పూర్తైతే ఎంత దుర్భర పరిస్థితులున్నా సీమ జిల్లాలకు, పెన్నా ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కరువు ప్రాంతంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు నీటి అసవరాలను కూడా తీర్చుతుంది. గోదావరిలో వరద సమయంలో 280 టిఎంసిల నీటిని సీమకు తరలిస్తారు. పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి రోజుకు మూడు టిఎంసి నీటిని తరలిస్తారు.

ఒక టిఎంసి నీళ్లు కృష్ణా డెల్టాకు ఇస్తారు. అంటే 280లో కనీసం 80 టిఎంసిల నీరు కృష్ణా డెల్టాకు కేటాయిస్తారు. ఈ స్థాయిలో నీటిని గోదావరి నుంచి తరలించాలంటే పోలవరం కుడికాలువ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంటుంది. పోలవరం కుడికాలువను 17 వేల క్యూసెక్కుల సామర్థ్యం నుంచి 28 వేల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచుతారు. అదే విధంగా తాడిపూడి లిఫ్ట్ స్కీమ్ కాలువ సామర్థ్యాన్ని కూడా 1500 క్యూసెక్కుల నుంచి 10 వేల క్యూసెక్కులకు పెంచి నీటిని తరలిస్తారు. కేవలం గోదావరి కి వరదల సమయంలోనే నీటిని తీసుకోవడం ద్వారా....సముద్రంలో వృధాగా పోయే నీటిని మాత్రమే తీసుకోవడం ద్వారా గోదావరి డెల్టాకు ఈ కొత్త ప్రాజెక్టు వల్ల నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

### కేంద్ర ఆర్థిక సాయానికి ప్రయత్నాలు

ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. 54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు.

దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయం పై విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టుకు అనుమతులు పొంది, టెండర్ల ప్రక్రియ పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు.

రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా అత్యంత వేగంగా, ప్రాధా న్యంతో ఈ ప్రాజెక్టు పూర్తి చెయ్యాలని భావిస్తున్నామని... అందులో భాగంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని పనులు వేగంగా జరగాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్‌తో పాటు ఇతర ఇరిగేషన్ శాఖ అధికారులు, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

3

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 30, డిసెంబర్ 2024


# ఆ 30 ఏళ్లకు.. జగన్ ముత్తాత!

● **ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా**



**నెల్లూరు, మహానాడు:**
సెకీతో ఒప్పందం 30 ఏళ్లు పూర్తయ్యేసరికి జగన్ రెడ్డి ముత్తాతవుతారు.. అవినీతిలో ఇంటర్నేషనల్ స్థాయికి ఎదిగిన ఆయన ఏపీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.. దేశ చరిత్రలోనే జగన్ రెడ్డిలా అవినీతికి పాల్పడిన ముఖ్యమంత్రి లేరని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ... ధర్నాల పేరుతో రోడ్డెక్కడం సిగ్గు చేటు.. కరెంట్ చార్జీల విషయంలో వైసీపీ రోడ్డెక్కి ధర్నాలు చేయడం నవ్విపోదురు గాక నాకేంటి అన్నట్టుగా ఉందన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... జగన్ రెడ్డి రూ.1.29 లక్షల కోట్ల భారాన్ని విద్యుత్ సంస్థలపై మోపి మొన్న ఇంటికి పోయారు. ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారు. 2014లో చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టేనాటికి 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటు ఉంది.

2019లో చంద్రబాబునాయుడు అధికారం కోల్పోయే నాటికి లోటును అధిగమించి సర్ ప్లస్ కు తెచ్చారు. జగన్ రెడ్డి తాను చేసిన పాపాలను మరో 30 ఏళ్లు ప్రజలు అనుభవించాలంటున్నారు. ఏడు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ను యూనిట్ రూ.2.49 కొనుగోలు చేసేలా సెకీతో ఒప్పందం చేసుకున్నారు. అదే సమయంలో గుజరాత్ రూ.1.99కే అగ్రిమెంట్ చేసుకుంది. మరో పదేళ్లకు సోలార్ పవర్ యూనిట్ రూ.1.25కి వస్తుందని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. కానీ, జగన్ రెడ్డి మాత్రం 30 ఏళ్ల పాటు రూ.2.49కే కొనుగోలు చేసేలా ఒప్పందం రాసి వెళ్లారు. ఆ 30 ఏళ్లకు ఆయన ముత్తాత అవుతాడు.

జగన్ రెడ్డి బరితెగించి రూ.1750 కోట్లు లంచం తీసుకున్న పాపానికి ప్రజలపై అదనంగా లక్ష కోట్ల భారం. ఏపీ సీఎంగా జగన్ రెడ్డి లంచం తీసుకున్నారని అమెరికాకు చెందిన అంతర్జాతీయ దర్యాప్తు సంస్థ ఎఫ్.బీ.ఐ చెప్పి నెల కాలేదు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను 30 ఏళ్ల గడువుకు తాకట్టుపెట్టి, ఇప్పుడు నిరసనల పేరుతో రోడ్డెక్కడానికి సిగ్గుండాలి. కేబినెట్ అప్రూవల్ లేకుండానే ఒప్పందాలు చేసి ప్రజలపై మోయలేని భారం మోపారు. జగన్మోహన్ రెడ్డి మోస్ట్ నెటోరియస్ కరప్టెడ్ లీడర్ గా అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. ఒక్క పవర్ ప్లాంటు నిర్మించకుండానే విద్యుత్ సంస్థల పేరుతో రూ.49 వేల కోట్లు అప్పులు చేశారు. జగన్ రెడ్డి చుట్టూ నలుగురైదుగురు రెడ్లకు ఆదాయమే లక్ష్యంగా దోపిడీ జరిగింది.

కృష్ణపట్నంలోని ఏపీ జెన్ కో థర్మల్ పవర్ ప్లాంటుకు రూ.281 కోట్ల విలువైన 4.50 లక్షల టన్నుల నాసిరకమైన బొగ్గును సరఫరా చేసి దోచుకున్నారు. మట్టిమషానంతో కూడిన ఆ బొగ్గుతో ప్రాజెక్టు ఉనికికే ప్రమాదమని జెన్ కో ఉద్యోగులు తిరగబడిన పరిస్థితి తెచ్చారు. జగన్ రెడ్డి అవినీతి దెబ్బకు అమెరికాలోని ఎఫ్.బీ.ఐ నుంచి నేలటూరులోని జెన్ కో ఉద్యోగుల వరకు రోడ్డెక్కారు. అయినా సిగ్గూశరం లేకుండా నిరసనల పేరుతో ఊరేగింపులు చేసుకున్నారు. స్మార్ట్ మీటర్ల విషయంలోనూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేకుండా ఏపీలో పెట్టేందుకు అనుమతిచ్చిన మహానుభావుడు కూడా జగన్ రెడ్డే. ఒక్కో స్మార్ట్ మీటర్ కు రాజస్థాన్ లో రూ.7943, ఛండీగర్ లో రూ.9710 ఖర్చు చేస్తే ఏపీలో మాత్రం రూ.36975 అంట. జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నందుకు ఏపీ ప్రజలు జీవితకాలం భాదపడే పరిస్థితి తెచ్చిపెట్టారు.

ఇంత బరితెగించి దోపిడీకి పాల్పడిన ముఖ్యమంత్రి దేశ చరిత్రలోనే లేరు. ధనదాహంతో ఏపీలో ఐదేళ్ల పాటు వ్యవస్థలన్నింటిని నాశనం చేసేశారు. ఇలాంటి వ్యక్తులా విద్యుత్ భారం పేరుతో ధర్నాలు, ప్రదర్శనలు చేసేది. జగన్మోహన్ రెడ్డి నాశనం చేసిన విద్యుత్ రంగాన్ని ఎలా పునరుద్ధరించాలో తెలియక కూటమి ప్రభుత్వం తలలు పట్టుకుంటుంది. విద్యుత్ పేరు ఎత్తే అర్హతే వైసీపీ నాయకులకు లేదు. ప్రజలపై భారం ఎలా తగ్గించాలనే ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారు.

# రూ.143 కోట్లతో హాస్టళ్ల మరమ్మతు!

● **కూటమి పాలనలో వసతి గృహాలు, గురుకులాలకు మహర్దశ**

● **చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నిధులు మంజూరు**


● **'భీమ్'తో విద్యార్థులకు అత్యుత్తమ వైద్యం**

● **మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**సింగరాయకొండ, మహానాడు:**
చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ వసతి గృహాలను రూ. 143 కోట్లతో మరమ్మతులు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఆదివారం ఎస్సీ బాలురు, బీసీ బాలురు, బాలికల వసతి గృహాల్లో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహాల్లోని వంట గదులు, పరిసరాలు పరిశీలించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు మహర్దశ పట్టనుందన్నారు.

హాస్టళ్ల మరమ్మతులకు ప్రతి జిల్లాకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాం.రూ.206 కోట్లతో 62 నూతన హాస్టళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. భీమ్ ప్రాజెక్టుతో గురుకులాల్లో విద్యార్థులకు అత్యుత్తమ వైద్యం అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల రోజు వారీ ఆరోగ్య పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా ఒక డాక్టర్ని నియమించాం. గురుకులాల్లో 15 రకాల పరికరాలతో హెల్త్ కిట్‌లు అందుబాటులోకి తెస్తున్నాం. అనారోగ్యానికి గురై ప్రాణాపాయస్థితిలో ఉన్న 10 మందికిపైగా విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాం. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని మంత్రి శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.




## పేద ప్రజలకు ఆరోగ్య భద్రత
# కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

● **రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

**ఏలూరు, మహానాడు:** గ్రామీణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో విజయవాడ మణిపాల్ హాస్పటల్, జీవీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన సాధారణ వైద్య పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు, కంటి పరీక్ష, గుండె పరీక్ష, ఊపిరితిత్తుల, పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ డబ్బులు లేక ఏ ఒక్క పేద వాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలు కొన్ని కొన్ని రోగాలకు ఎన్టీఆర్ వైద్య సేవలో ఉన్నప్పటికి వాటిపై సరైన లేని కారణంగా హాస్పటల్లో వైద్యం చేసుకోవడంతో ఆర్థికంగా నష్టపోతున్న ప్రతీ ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందచేసి వారిని అన్నివిధాలుగా ఆదుకుంటామన్నారు. ఏఒక్క చిన్న రుగ్మ తను అజాగ్రత్తగా చూడకుండా ముందుగానే వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో మణిపాల్ హాస్పటల్, జీవీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు, వైద్యులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ, నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# 'తెలుగు'పై వైసీపీ సర్కారు ఉక్కుపాదం!

● **వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



**విజయవాడ, మహానాడు:** తెలుగుభాష అంటే తక్కువని, ఇంగ్లీష్ మాట్లాడితేనే గొప్పవారనే భావన సరికాదు.. తెలుగు భాష అభివృద్ధి చెటందకుండా గత ప్రభుత్వం మూర?త్వంగా నిర్ణయాలు తీసుకుంది.. ప్రజలు, భాషాభిమానులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. ఇక్కడ జరుగుతున్న ఆరో ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. మైసూరులో ఉన్న ప్రాచీన భాషా పరిశోధన కేంద్రాన్ని వెంకయ్యనాయుడు కృషితో గతంలో ఏపీకు తీసుకు వచ్చారు. నాలుగేళ్లుగా నెల్లూరు లో ఉన్న ఆ కేంద్రానికి సొంత భవనం కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని ఆరోపించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే...

ఆ భవనానికి విద్యుత్ చార్జీలు కూడా స్వర్ణభారతి ట్రస్టు ద్వారా చెల్లించారు. మాతృభాష పరిరక్షణ ,అభివృద్ధి విస్మరించేలా గత ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ఈ ఘటన ఒక ఉదాహరణ. కూటమి ప్రభుత్వం వచ్చా ఈ కేంద్రానికి సొంత భవనం నిర్మించడం సహా సదుపాయాలు కల్పించాం. తెలుగు భాషను చంపేస్తే తెలుగు సంస్కృతిని చంపినట్లే. గత ప్రభుత్వం తెలుగు భాషను చంపేసే ప్రయత్నం చేసింది. రాష్ట్రంలో తెలుగుభాష పరిరక్షణకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మాతృభాష పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మాతృభాషలో చదువుకున్న చాలా మంది గొప్పవారు అయ్యారు.

మాతృభాషల్లోనే ప్రవేశ పరీక్షలు రాసేందుకు కేంద్రం అవకాశాలు కల్పించింది. తల్లిదండ్రులు తమ పిల్లలకు కచ్చితంగా మాతృభాషను నేర్పించాలి. తెలుగు భాష ను అభివృద్ధి కోసం ప్రభుత్వం, సహా భాషాభిమానులు, ప్రజలు కృషి ఫలిస్తుంది. ఎంతటి వారైనా తెలుగు భాషను తుడిచి పెట్టలేరు. సూర్య చంద్రులు ఉన్నంత వరకు తెలుగుభాష పరిఢవిల్లుతోంది. తెలుగు భాషాభివృద్ధి, పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వపరంగా, నా వ్యక్తిగతంగా తప్పనిసరిగా కృషి చేస్తా.. మాతృభాష పరిరక్షణ కోసం నా వంతు చర్యలు తీసుకుంటా.

# జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలి

● **ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు**

**మార్కాపురం, మహానాడు:** జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా ఉండడం అభినందనీయం.
గత ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇచ్చిన జీవో లను తొలగించి జర్నలిస్టులందరికీ వెంటనే అక్రిడిటేషన్స్ వెంటనే మంజూరు చేయాలని ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు కోరారు. ఈ మేరకు ఆయన మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.

జర్నలిస్టులు చనిపోతే వారి భార్యకు వితంతు పెన్షన్ కింద పదివేల రూపాయలు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమ నిధికి నిధులు మంజూరు చేయాల, జర్నలిస్టులకు హౌస్ సైట్స్ ప్రక్రియను వెంటనే అమలు చేయాలని అభ్యర్థించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. జర్నలిస్టులకు సమాచారం అందించేందుకు సీఎంఓ కార్యాలయంలో ప్రతినిధిని ఏర్పాటు చేయాలి.




జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలి.

## ఆర్టీసీ ఔట్ సోర్సింగ్
# ఉద్యోగుల బాధ్యతను సర్కారు తీసుకోవాలి

● **ఏపీజేఏసీ విజ్ఞప్తి**

**విజయవాడ, మహానాడు:** ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా జీతాలు చెల్లించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయాలని ఏపీజేఏసీ అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద ఉన్న రెవిన్యూభవన్ లో ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన ఏపీజేఏసీ అమరావతి అనుబంధ సంఘం ఏపీపీటీడీ(ఆర్టీసి) ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్రస్థాయి మొదటి వార్షికోత్సవం సమావేశం జరిగింది.

ముఖ్యఅతిథిగా బొప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలో సుమారుగా రెండు లక్షల పై చిలుకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ కేవలం గత ప్రభుత్వ హయంలో సుమారు లక్షమంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను మాత్రమే అప్కాస్ కిందకు చేర్చారని తెలిపారు. ఆర్టీసీ లాంటి అనేక శాఖల్లో పనిచేసే దాదాపు లక్ష మంది పై చిలుకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఇంకా ఆప్కాస్ లో చేర్చాల్సి ఉందని,



ఇప్పటికీ ఆయా శాఖల్లో థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ వ్యవస్థలో ఉండిపోయారన్నారు. దీంతో జీతాలు సకాలంలో అందుకోలేక, ఈపీఎఫ్/ ఈఎస్ఐ లాంటి ప్రయోజనాలు అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసీలో కాంట్రాక్టర్ల వ్యవస్థను రద్దుచేసి చట్టప్రకారం ఆర్టీసీ మేనేజ్మెంట్ డైరెక్టుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు డైరెక్టుగా జీతాలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 30, డిసెంబర్ 2024

## గ్రిల్స్‌లో ఇరుక్కున్న బాలుడి తల

యాదాద్రి జిల్లా: యాదగిరిగుట్టపై ఓ బాలుడికి ప్రమాదం తప్పింది. దర్శనార్థం క్యూ లైన్ కోసం ఏర్పాటు చేసిన గ్రిల్స్ మధ్య ఇరుక్కున్న బాలుడితలను భక్తులు చాకచక్యంగా బయటికి తీశారు. పిల్లలు చేసే చేష్టల వల్ల ప్రాణం మీదకు తెచ్చుకుని తల్లిదండ్రులకు నానా తంటాలు పెడుతుంటారు. తాజాగా ఓ బాలుడి చేసిన పనికి తల్లిదండ్రులే కాదు క్యూలైన్‌లో నిలబడి దేవుడి దర్శనానికి వచ్చిన భక్తులు సైతం భయాందోళనకు గురయ్యారు. హైదరాబాద్‌లోని బోడు ప్పల్‌లో నివాసం ఉంటున్న ఓ కుటుంబం నిన్న రాత్రి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి శీఘ్ర దర్శనం కోసం పయనం అయ్యారు. అక్కడకు చేరుకుని స్వామి వారి దర్శనం కోసం వేచి ఉన్నారు.

ఆదివారం కావడంతో స్వామి దర్శనానికి భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం ప్రత్యేక క్యూ లైన్ లో వేచి ఉన్న సమయంలో బాలు డు పక్కనే వున్న రెండు గ్రిల్స్ మధ్య తల పెట్టాడు. అంతే ఎంతకూ తల బయటకు రాకపోవడంతో బాలుడు కేకలు వేశాడు.

గుర్తించిన తల్లి దండ్రులు బాలుడి తలను గ్రిల్స్ నుంచి బయటకు తీయడానికి నానా తంటాలు పడ్డారు. అయితే అక్కడే



వున్న కొందరు అయ్యప్ప మాల ధరించిన స్వాములు బాలుడి తలను చాకచ క్యంగా బయటకు తీశారు. బాలుడికి గాయాలు ఏమీ కాకపోవడంతో తల్లిదం డ్రులు, దర్శనానికి వచ్చిన భక్తులు ఊపిరి పీల్చుకు న్నారు. చిన్న పిల్లలతో వచ్చిన కుటుంబ సభ్యులు జాగ్రత్తగా ఉండాలని ఆలయ అధికారులు సూచించారు.

## అత్యంత ఎత్తైన పర్వతాలను అధిరోహించిన 16 ఏండ్ల బాలిక



హైదరాబాద్: ముంబైకు చెందిన 16 ఏళ్ల కామ్యా కార్తికేయన్ పర్వతారోహణలో ప్రపంచ రికార్డును సాధించింది. ఏడు ఖండాల వ్యాప్తంగా ఏడు అత్యంత ఎత్తైన పర్వతాలను అధిరోహిం చిన అతి పిన్నవయస్కు రాలైన బాలికగా కామ్య చరిత్ర సృష్టించింది.

ఏడు పర్వతాలను అధిరోహించే సవాల్‌ను స్వీకరించిన కామ్య మౌంట్ కిలిమంజారో(ఆఫ్రికా), మౌంట్ ఎల్‌బ్రస్,యూరప్, మౌంట్ కాజీయాస్కో ఆస్ట్రేలియా,మౌంట్ అకాన్ కాగువాదక్షిణ అమెరికా మౌంట్ డెనలిఉత్తర అమెరికామౌంట్ ఎవరెస్ట్ ఆసియా మౌంట్ విన్సన్ అంటార్కిటికాలను విజయ వంతంగా అధిరోహించింది.

తన తండ్రి కమాండర్ కార్తికేయన్‌తో కలసి మౌంట్ విన్సన్ చేరుకున్న కామ్య డిసెంబర్ 24న సప్త పర్వా తాధిరోహణ సవాల్‌ను పూర్తి చేసింది. ముంబైలోని నేవీ చిల్డ్రన్ స్కూల్‌లో 12వ తరగతి చదువుతున్న కామ్య.. ఆమె తండ్రి కమాండర్ కార్తికేయన్‌ను భారతీయ నేవీ అభినందించింది. ఉత్తర ధ్రువం, దక్షిణ ధ్రువం చేరుకోవడాన్ని తన తదుపరి లక్ష్యంగా కామ్య నిర్దేశించుకుంది.

## తెలంగాణలో మళ్ళీ పడిపోయిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్: తెలంగాణలో మళ్ళీ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. చలి వాతావరణం రోజురోజుకూ పెరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కనిష్ట రాత్రి ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి.

ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక తెలంగాణలో రెండు రోజులు వానలతో చలి తీవ్రత ఎక్కువగా పెరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో మరోసారి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. పలుచోట్ల పొగమంచు కమ్ముకుంది. సంగారెడ్డి జిల్లా కోహిర్ 13.1, నల్లవల్లి 14.2, అల్లోల్ 14.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా.. మెదక్ జిల్లా శివంపేట 13.9, కాగజ్ మద్దూర్ 15.2 డిగ్రీల ఉష్ణోగ్రత, సిద్దిపేట జిల్లా అంగడి కిష్టాపూర్ 14.9, కొండపాక 15.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయ్యాయి. అయితే సాధారణంగా తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్‌లో చలి ఎక్కువగా ఉంటుంది.

కానీ తెలంగాణలో గత నెల నవంబర్‌లోనే చలి మొదలై అల్పపీడన ప్రభావంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. అంటే ఈ చలిని తెలంగాణ ప్రజలు మరికొద్ది రోజులు భరించాల్సిందే. ఈ అల్పపీడన ప్రభావం ముగిసిన తర్వాత కూడా తెలంగాణలో చలిగాలులు కొనసాగుతాయి. ఎందుకంటే సాధారణంగా చలికాలం జనవరిలో ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ నెల మధ్యలో వచ్చే సంక్రాంతి పండుగ



సమయంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఫిబ్రవరిలో ఈ చలి తీవ్రత తగ్గుతుంది.







## పేర్నికేనా పిల్లలు? మాకు లేరా?



- **నాని వ్యాఖ్యలపై జెసి కౌంటర్ ఫ్లెక్సీ**

రాజకీయాల కోసం ఇంట్లోని ఆడవారిపై కేసులు పెడుతున్నారని పేర్ని నాని నిన్న కాస్త స్వరం తగ్గించి మరీ ఫీలయ్యారు. ఆయన మాటలు విని జేసీ ప్రభాకర్ రెడ్డికి ఎక్కడో కాలిపోయింది. ఎందుకంటే పేర్ని నాని రవాణా మంత్రిగా ఉన్నప్పుడు.. జేసీ ట్రాన్స్పోర్ట్ వ్యాపారాన్ని దెబ్బ తీయడానికి జేసీ ప్రభాకర్ రెడ్డితో పాటు, ఆయన భార్య ఉమారెడ్డిపై లెక్కలేనన్ని కేసులు పెట్టారు. ఆ వివరాలన్నింటితో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.నాని గారూ.. మీకు అర్థమవుతోందా?





## కన్హా శాంతి వనంను సందర్శించిన సీఎం

రంగారెడ్డి: కన్హా శాంతి వనంను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదివారం సందర్శించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హా గ్రామంలోని కన్హా శాంతివనంలో చిన్నారులు, విద్యార్థులకు అందించే సాఫ్ట్ స్కిల్స్‌కు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి స్కిల్స్ ను అక్కడి విద్యార్థులు ప్రదర్శించడం చూసి ముఖ్యమంత్రి వారిని అభినందించారు.



ఇలాంటి స్కిల్స్ ను ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ లోనూ అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అనంతరం కన్హా శాంతి వనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్‌ను సందర్శించారు. వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను శాంతి వనం నిర్వాహకులు సీఎం



కు వివరించారు.

శాంతి వనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెయిన్ ఫారెస్ట్ ను సీఎం సందర్శించారు. అనంతరం మెడిటేషన్ సెంటర్ వద్ద Galibuda (Scientific Name: Hildergardia Populifolia) మొక్కను నాటి మెడిటేషన్ హాల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎమ్మెల్యే శంకరయ్య, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబూ.. విజన్ అంటే అప్పులేనా?

- **అప్పుల్లో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం**
- **6 నెలల్లోనే రూ.1,12,750 కోట్ల అప్పులు**
- **మరి ఎవరిది విజనరీ పాలన? ఎవరిది విధ్వంస పాలన?**
- **ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**

హైదరాబాద్: రాష్ట్ర చరిత్రలోనే ఇప్పటి వరకు ఎవరూ చేయని విధంగా కేవలం ఆరు నెలల కాలంలోనే ఏకంగా రూ.1,12,750 కోట్ల అప్పులతో టీడీపీ కూటమి ప్రభుత్వం ఒక సరికొత్త రికార్డ్ సృష్టించిందని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చురకలంటించారు. ఆర్థిక సంవత్సరం ముగింపునకు ఇంకా 3 నెలలున్నప్పటికీ ఇన్ని కోట్ల అప్పులు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని ఆయన గుర్తు చేశారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రతి నెలా అప్పులే. అధికారం చేపట్టిన రెండు వారాల్లోనే జూన్ 24న రూ.6 వేల కోట్లు, జూలై 24న రూ.10 వేల కోట్లు, ఆగస్టులో రూ.3 వేల కోట్లు, సెప్టెంబరులో రూ.4 వేల కోట్లు, అక్టోబరులో రూ.6 వేల కోట్లు, నవంబరులో రూ.4 వేల కోట్లు, డిసెంబరులో రూ.9,237 కోట్ల అప్పు చేశారు. .

అదే కాకుండా ప్రభుత్వ గ్యారెంటీతో ఈనెల 20న ఏపీ మార్క్‌ఫెడ్, ఎన్సీడీసీ ద్వారా రూ.1000 కోట్లు, అదే మార్క్ ఫెడ్ అదే ఎన్సీడీసీ ద్వారా ఈనెల 26న మరో రూ.1800 కోట్లు, జూలై 19న రూ.3200 కోట్లతో పాటు, వివిధ బ్యాంక్‌ల నుంచి పౌర సరఫరాల సంస్థ పేరుతో జూన్ 28న రూ.2 వేల కోట్ల అప్పు చేయగా, ఇప్పుడు ఏపీ ఎండీసీ ద్వారా మరో రూ.5 వేల కోట్లు.. అన్నీ కలిపి రూ.13 వేల కోట్ల అప్పు చేశారు.

రాష్ట్ర మొత్తం అప్పు రూ.1,12,750 కోట్లు. అంత తక్కువ వ్యవధిలో ఇంత ఎక్కువ అప్పు చేసిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కుతుంది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా మూడు నెలలు సమయం ఉంది. బడ్జెట్ పక్కన పెడితే గ్యారెంటీలు, నాన్ గ్యారెంటీల ద్వారా ఆఫ్ బడ్జెట్ బారోయింగ్ ఎంత ఉంటుందో ఏప్రిల్‌లో తేలుతుంది. కాగా, బడ్జెట్‌లో ద్రవ్యలోటును రూ.68,742 కోట్లుగా చూపింది.

మేనిఫెస్టోలో ప్రకటించినట్లు యువతకు యువగళం– ఇరవై లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అని ప్రకటించారు. రాష్ట్రంలో ఎవరికైనా ఇది అమలు చేశారా? తల్లికి వందనం పేరుతో స్కూల్‌కు వెళ్ళే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామన్నారు. దీన్నే 'నీకు పదిహేను.. నీకు పదిహేను' అని ప్రచారం చేసుకున్నారు. అన్నదాత – సుఖీభవ అన్నారు. రైతులకు ఇరవై వేలు ఇస్తామన్నారు. ఎవరికైనా ఇచ్చారా?

దీపం కింద ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్నారు. కానీ వారు అమలు చేసింది పావుదీపం, అంటే ఒక్క సిలెండర్ మాత్రమే ఇచ్చారు. ఆడబిడ్డకు నిధి పేరుతో ఏడాదికి రూ.18 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు దీనిపై మాట్లాడే పరిస్థితే లేదు. ఇక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నారు. ఎవరికైనా ఇది వచ్చిందా? కనీసం ఈ హామీల అమలుకు బడ్జెట్ ఏమైనా కేటాయింపులు చేశారా అంటే అదీ లేదు.

తల్లికి వందనం కింద 83 లక్షల మంది పిల్లలకు రూ.15 వేల చొప్పున మొత్తం రూ.12,450 కోట్లు కావాల్సి ఉంది. కానీ ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించింది. మాత్రం రూ.5386 కోట్లు మాత్రమే. అంటే తల్లికి వందనం ఈ ఏడాది లేనట్టే.

ఇంతకు ముందు మా ప్రభుత్వంలో అమ్మ ఒడి కింద బడికి వెళ్ళే పిల్లలు ఉన్న తల్లికి రూ.15 వేలు ఇచ్చాం. దీపం పథకం కింద 1.49 కోట్ల మంది అర్హులైన వారు ఉన్నారు. దీనికి గానూ రూ.3,955 కోట్లు అవసరం కాగా రూ.895 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే ఒక సిలెండర్‌కే పరిమితం చేశారు. ఆడబిడ్డ నిధి కింద 2,07,29,444 మంది మహిళలకు లబ్ధి చేయాల్సి ఉంది. దీనికి గానూ రూ.37,313 కోట్లు అవసరం కాగా, ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

అన్నదాత సుఖీభవ కింద 53.53 లక్షల రైతులు ఉండగా వీరికి రూ.10,706 కోట్లు అవసరం. కానీ బడ్జెట్‌లో కేవలం రూ.1000 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే ఈ పథకం కూడా ఈ ఏడాది లేనట్లే. ఉచిత బస్సు ప్రయాణం



కింద సుమారుగా రూ.2500 కోట్లు అవసరం ఉంటుంది. దీనికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. యువగళం కింద ప్రతి నిరుద్యోగికి రూ.3 వేల చొప్పున సుమారు రూ.7,200 కోట్లు అవసరం ఉంటుంది. కానీ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. సంక్షేమ పెన్షన్ల పథకాల వయస్సును 60 నుంచి 58 ఏళ్ళకు తగ్గిస్తానన్నారు. దీనికి గానూ రూ.12,900 కోట్లు అవసరం ఉంటుంది. 26,00,087 మందికి ఇది వర్తింప చేయాల్సి ఉంటుంది. దీనిపైనా ఎటువంటి స్పందన లేదు.

రైతులకు సంబంధించి గతంలో దాదాపు రూ.1200 కోట్లు ఉచితంగా పంటల భీమాకు ప్రభుత్వం చెల్లించేది. దానికి కూటమి ప్రభుత్వం మంగళం పాడింది.

బ్యాంకుల్లో కుదువ పెట్టిన మహిళల బంగారాన్ని ఇంటికి తెప్పిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఒక్కరిదైనా కుదవ పెట్టిన బంగారం ఇంటికి వచ్చిందా? డ్వాక్రా రుణాల మాఫీ అని హామీ ఇచ్చారు. ఆనాటికి రూ.21,500 కోట్లు ఉంటే ఒక్క రూపాయి ఇవ్వలేదు. బెల్ట్ షాప్‌లు రద్దు అన్నారు. విచ్చలవిడిగా బెల్ట్ షాప్‌లు నడిపించారు. ఇంటికి ఒక ఉద్యోగం అన్నారు. కళాశాల విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు అన్నారు. గుడిసెలు లేని ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఎన్ని ఇళ్లు కట్టారు?

ఇంకా ప్రతి నియోజకవర్గంలో వృద్ధాశ్రమాలు అన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా రక్షిత మంచినీటి సరఫరా. రెండు రూపాయలకే ఇరవై లీటర్ల మంచినీరు ఇంటింటికి ఇస్తామని అన్నారు. కాపులకు అయిదేళ్ళలో అయిదు వేల కోట్లు ఇస్తామన్నారు. కానీ ఇచ్చింది రూ.1340 కోట్లు మాత్రమే. చేనేత రుణాలు, పవర్ లూమ్స్ రుణాల మాఫీ అన్నారు. ఎన్నికల సమయంలో రూ.111 కోట్లు ఇచ్చారు. నిరుద్యోగ యువతకు రూ.వెయ్యి నుంచి రెండు వేలు నిరుద్యోగ భృతి అన్నారు. పుట్టిన ప్రతి ఆడబిడ్డకు మహాలక్ష్మి అంటూ రూ.25 వేలు ఇస్తామని అన్నారు. ఒక్కరికి కూడా అమలు చేయలేదు.

ఈరోజు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.3 వేల కోట్లు బకాయి పడ్డారు. దీంతో ఆ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ చికిత్సలు చేయడం లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఏడాది నుంచి రూ.2800 కోట్లు పెండింగ్ ఉంది.

మా హయాంలో జగనన్న అమ్మ ఒడి కింద 45 లక్షల మంది తల్లులకు ప్రతి ఏటా రూ.15 వేల చొప్పున ఇచ్చాం. జగనన్న విద్యాదీవెన కింద 27 లక్షల మంది విద్యార్థులకు, వైయస్ఆర్ రైతు భరోసా కింద 53.53 లక్షల మంది రైతులకు, 66 లక్షల మందికి పెన్షన్ కానుక, చేయూత కింద 46.50 లక్షల మంది మహిళలకు ప్రతి ఏటా రూ.75 వేలు, వైయస్ఆర్ ఆసరా కింద 79 వేల మంది అక్కచెల్లెమ్మలకు రూ.27 వేల కోట్ల లబ్ధి చేకూర్చాం. 21 లక్షల మంది ఇళ్ళు లేని వారికి పక్కా ఇళ్లు నిర్మించే పనులు ప్రారంభించాం. నేను కానీ, నా బంధువులెవరూ కానీ, రేషన్ బియ్యం అమ్ముకోలేదు. మేము ఆ తప్పుడు పని చేయబోము'.. అని బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
5
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 30, డిసెంబర్ 2024

పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి అభ్యర్థులు భారీగా హాజరయ్యారు. జాబ్ మేళాలో 35కి పైగా కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించాయి. 1800 మంది నిరుద్యోగులు హాజరుకాగా, ఉద్యోగాలకు 600 మందిని ఎంపిక చేశారు. అభ్యర్థులకు ఎమ్మెల్యే నియామక పత్రాలు పంపిణీ చేశారు.






సోషల్ మీడియాను మంచికి వాడుదాం అంటూ పలు నగరాల్లో భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. చెడు వినొద్దు, చెడు కనొద్దు, చెడు మాట్లాడవద్దు అనే గాంధీజీ సూక్తి కాన్సెప్ట్‌తో సోషల్ మీడియా పై క్యాంపెయిన్ జరుగుతోంది. విజయవాడ- గుంటూరు దారిలో తాడేపల్లి హైవే వద్ద, రాజధాని అమరావతితో పాటు తిరుపతి, విశాఖపట్నం వంటి నగరాల్లో ఫ్లెక్లీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు అయ్యాయి. అందరికీ అర్థమయ్యేలా ఆంగ్లం, తెలుగు భాషల్లో వీటి ఏర్పాటు చేశారు.



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవిని, శ్రీ భ్రమర గ్రూప్ అధినేత ఎన్ఏఆర్ఈడీసీవో అమరావతి చాప్టర్ అధ్యక్షుడు గళ్లా రామచంద్ర రావుని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ.




నూతన సంవత్సర వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు/మ్యూజిక్, సిస్టంలు ఉపయోగించుకునేందుకు తప్పనిసరిగా సంబధిత పోలీస్ అధికారి నుంచి ముందస్తు అనుమతి పొందాలని పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాస రావు సూచించారు. అలాగే వేడుకలు ఇతరులకు ఇబ్బందులు కలుగనీయకుండా, చట్ట పరిధిలో చేసుకోవాలన్నారు.



హనుమాన్ జంక్షన్‌లోని స్థానిక ప్రైవేట్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం సాయంత్రం జరిగిన ఎంటర్ ప్రెన్యూర్ సమ్మిట్ ఏడో ప్రపంచ మాదిగ దినోత్సవానికి విశిష్ట అతిథిగా గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మృతిపై
# విచారణ చేపట్టండి

● ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు

**కాకినాడ, మహానాడు:** ఇక్కడి సాగర తీరం, ఏపీఐఐసీ, వాకలపూడి ప్రాంతాల్లో అరుదైన ఆలివ్ రిడ్లీ తాబేళ్ళు అత్యధిక సంఖ్యలో మరణిస్తున్న విషయం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. ఈ తాబేళ్ళ మరణానికి కారణాలు విచారించి, దీనికి కారణం అవుతున్న వారిపై చర్యలు చేపట్టాలని, వన్యప్రాణుల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ చిరంజీవి చౌదరిని ఆదేశించారు.



# గుణదల మేరీ మాత ఉత్సవాలకు సహకారం

● ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ, మహానాడు:** గుణదల మేరీ మాత ఉత్సవాలకు అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం వుంటుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఆదివారం గుణదల చర్చ్ కౌన్సిల్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఎంపికి ఫాదర్ విలియం జయరాజ్ ఏలేటితో పాటు కౌన్సిల్ సభ్యులు స్వాగతం పలికారు. ముందుగా జయరాజ్ ఏలేటి ఆధ్వర్యంలో ఎంపి మేరీమాత విగ్రహం ముందు ప్రార్థన చేశారు.

సమావేశం అనంతరం ఎంపి మీడియాతో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అన్ని సదుపాయాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జయరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించేందుకు ఎంపి విచ్చేసి మాట్లాడటం సంతోషంగా వుందన్నారు.

ఈ కార్యక్రమంలో గుణదల చర్చి ప్రెసిడెంట్



నువ్వుల విజయబాబు, వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి జోసెప్ బాట్టిస్తా, కోశాధికారి గోలి విజయానంద్ జోసెప్, సభ్యులు జి.రవి కుమార్, జి.ఎస్.పరంపోగు చైతన్య, పిల్లి చిరస్తు దాసు, సేవ అబ్రహం, దాసరి సిల్వ ప్రసాద్, బండి జయరాజు, జి. బాల బాబుజీ, సి.అరుణ కుమారి, జి.యేసు దీవెనమ్మ లతోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.




# 'తూర్పు - పడమర' కలిపేలా రైల్వే ఫ్లైఓవర్‌లు

● నుడా చైర్మన్ కోటంరెడ్డి

**నెల్లూరు, మహానాడు:** తూర్పు పడమర ప్రాంతాలను కలిపేలా రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు. స్టోన్ హౌస్ పేటలోని పాండురంగ అన్నదాన సమాజంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి దంపతులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి సంధ్య, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని ఆర్యవైశ్యులు గజ మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ(టీడీపీ) ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన అన్నారు.

తూర్పు పడమర ఫ్లైఓవర్ నిర్మాణానికి మంత్రి నారాయణ సహకారంతో అవసరమైతే ముఖ్య మంత్రిని కూడా కలుస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి తూర్పు ప్రాంత ప్రజల కష్టాన్ని తీర్చేందుకు రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు భోగనాథం కిషోర్, పెసల నరసింహస్వామి, భవనాసి సురేష్ బాబు, షణ్ముఖ రావు, కోట గురుబ్రహ్మం, శ్రీరామ్ సురేష్, కొండా ప్రవీణ్ శేఖర్, మెంటా బ్రహ్మగుప్త, దాస లక్ష్మీనారాయణ ఆర్‌కెటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేడుకలు హానిరహితంగా ఉండాలి

● సీపీ రాజశేఖర్ బాబు

**విజయవాడ, మహానాడు:**

నూతన సంవత్సర వేడుకలు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగనీయకుండా జరుపుకోవాలని నగర సీపీ రాజశేఖర్ బాబు సూచించారు. అర్ధరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేదని, రాత్రి 11 గంటల తరువాత వాహనాలు నడుపు వ్యక్తి అతి వేగంగా, అజాగ్రత్తగా నడపొద్దని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి నడుపొదని హెచ్చరించారు. డిసెంబర్ 31వ తేది రాత్రివేళ నగరంలో గస్తీ ముమ్మరంగా వుంటుందని తెలిపారు.

## వేడుకలకు అనుమతి తప్పనిసరి

**విశాఖపట్నం:** నూతన సంవత్సరం రాత్రి వేడుకల సంబంధించి హోటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలకు నగర్ పోలీస్ కమిషనర్ శంక బ్రతా బాగ్చి పలు సూచనలు చేశారు. ఈ నెల 31, జనవరి ఒకటో తేదీల మధ్య హోటల్స్, క్లబ్‌లు, పబ్‌లు రాత్రి 1 గంట వరకు కార్యక్రమాలు/ఇవెంట్స్ నిర్వహించాలనుకుంటే అనుమతి తీసుకోవాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ నిర్వహణ, భద్రత/ప్రవేశం కోసం సరైన సెక్యూరిటీ గార్డులను నియమించాలి. ఎక్కువ సంఖ్యలో ప్రవేశం / నిష్క్రమణ ద్వారాలు ఏర్పాటు చేయాలని సూచించారు.





నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలు సంయమనం పాటించాలని గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ప్రజలకు సూచనలు/హెచ్చరికలు జారీ చేశారు. 31 రాత్రి 11 గంటలకు బేకరీలు, స్వీట్ షాపులు, అలంకరణ వస్తువులు, ఇతర వస్తువులు అమ్మే విక్రయ దారులు తప్పనిసరిగా తమ వ్యాపార సంస్థలను మూసివేయాలన్నారు. వాహనదారులు ప్రజలను భయ బ్రాంతులకు గురి చేసే విధంగా అతి వేగంగా అజాగ్రత్తగా, సైలెన్సర్లు తీసివేసి, మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు.




పల్నాడు జిల్లా, మండలం యల్లమంద గ్రామంలో సీఎం చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 31న యల్లమంద గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారు. అనంతరం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకొనున్నారు. కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాసరావు, రాష్ట్ర ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ, టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.



గుంటూరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవానాలను ఆదివారం గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్, తదితరులు పరిశీలించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలు పేదరికం నుంచి బయటికి రావాలంటే చదువు ఒకటే మార్గం.. చాలామందికి తమ ఇంటి పరిసర వాతావరణం చదువుకోవడానికి అనుగుణంగా ఉండకపోవచ్చు. అలాంటి విద్యార్థులకు ఉపయోగపడేలా ఇలాంటి లైబ్రరీలు గురువుల్లాగా ఉపయోగపడతాయని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

# కోనేరు హంపీకి క్రీడా శాఖ మంత్రి ప్రశంసలు

**అమరావతి, మహానాడు:** 2024 ఫిడే మహిళల ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్‌గా కోనేరు హంపీ కిరీటాన్ని కైవసం పట్ల క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 11 రౌండ్‌లో ఇండోనేషియాకు చెందిన ఇరిన్ ఖరిష్మా సుకందర్‌ను ఓడించి విజేతగా నిలిచిన హంపి ప్రదర్శనను మంత్రి కొనియాడారు. అమె అసాధారణమైన పట్టుదల, సంకల్పం నైపుణ్యానికి మంత్రి ప్రశంసించారు. యువత కు స్ఫూర్తినిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి రాంప్రసాద్ కోరారు. న్యూయార్క్‌లోని వాల్ స్ట్రీట్‌లో జరిగిన ఫిడే వరల్డ్ ర్యాపిడ్ ఛాంపియన్‌షిప్ 2024, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో భారత ప్లేయర్ కోనేరు హంపీ విజేతగా నిలిచింది.



6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 30, డిసెంబర్ 2024

## పారాసిటమాల్ ట్యాబ్లెట్స్ ఈ వయసు వారికి డేంజర్

● ఇవి వేసుకుంటే గుండెపోటును ఆహ్వానించినట్లే

ప్రతి ఇంట్లో పారాసిటమాల్ ట్యాబ్లెట్స్ తప్పనిసరిగా ఉంటాయి. జలుబు, దగ్గు, తలనొప్పి, జ్వరం.. ఇలా సర్వరోగ నివారిణిగా వీటిని ఎడాపెడా వాడేస్తుంటాం. ఇలా డాక్టర్ల సలహా తీసుకోకుండా పారాసిటమాల్ ట్యాబ్లెట్స్ తీసుకోవడం ప్రాణాలకు ముప్పు తలపెడుతుందని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. తలనొప్పి వచ్చినా, జ్వరం వచ్చినా, ఒంట్లో కాస్త నలతగా ఉన్నా పారాసిటమాల్ మాత్ర వేసుకోవడం చాలా మందికి అలవాటు. అయితే ఈ పిల్ అన్ని వయసుల వారికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పారాసెటమాల్ మాత్రలు సాధారణంగా జ్వరం, తలనొప్పి నుండి ఉపశమనం పొందేందుకు ఉపయోగిస్తారు. దీంతో వెంటనే సమస్య నుంచి విముక్తి లభిస్తుంది. అందుకే జ్వరం వచ్చినా మనలో చాలా మంది వైద్యులను సంప్రదించకుండానే పారాసిటమాల్ తీసుకుంటుంటూ ఉంటారు. శరీర నొప్పులు, జ్వరం కోసం పారాసెటమాల్ వాడొచ్చని అందరూ అనుకుంటారు. పారాసెటమాల్ మెదడులో నొప్పి, జ్వరం కలిగించే రసాయనాల ప్రభావాన్ని తగ్గిస్తుంది. తేలికపాటి నుండి మితమైన నొప్పి, జ్వరం, మైగ్రేన్, ఆర్థరైటిస్ మొదలైన వాటితో బాధపడేవారికి తక్కువ మోతాదులో తీసుకోవాలని వైద్యులు సాధారణంగా సిఫార్సు చేస్తుంటారు. ఈ మందు ఎక్కువ మోతాదులో లేదా ఎక్కువ కాలంపాటు తీసుకుంటే




శరీరంలోని అనేక ముఖ్యమైన అవయవాలను దెబ్బతీస్తుంది.

సాధారణంగా పిల్లలు, పెద్దలు, 65 ఏళ్ళ పైబడిన వారికి పారాసెటమాల్ ట్యాబ్లెట్స్ ఇవ్వకూడదు. ఇంగ్లండ్‌లోని నాటింగ్ హామ్ యూనివర్శిటీ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనం ప్రకారం 65 ఏళ్లు పైబడిన వారు అధిక మోతాదులో పారాసిట మాల్ వాడితే తీవ్రమైన గుండె, కడుపు, మోకాళ్ల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు.

65 ఏళ్లు పైబడిన వారిపై ఈ అధ్యయనం చేశారు. 65 ఏళ్లు పైబడిన వారు దీర్ఘకాలం పారాసెటమాల్ ట్యాబ్లెట్స్ ఉపయోగించడం వల్ల జీర్ణకోశ, గుండె, మూత్రపిండాల సమస్యల ప్రమాదాన్ని పెంచుతుందని ఆ అధ్యయనం కనుగొంది. అలాగే స్ట్రోక్‌తో బాధపడుతున్న రోగులు కూడా నొప్పిని తగ్గించడానికి పారాసెటమాల్ మాత్రలు ఉపయోగిస్తుం టారు. కానీ ఇలా చేయడం వల్ల వారి గుండె, కిడ్నీలపై ప్రతికూల ప్రభావం పడుతుందని అంటున్నారు. **- లోకేష్**

## క్రీడల్లో కూడా రాణించేందుకు విద్యార్థులు కృషి చేయాలి

● ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించేందుకు విద్యార్థులు కృషి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. 29వ డివిజన్ ఏటి అగ్రహారం సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులను అంద జేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ విద్యారంగంతో పాటు క్రీడారంగాన్ని కూడా విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, పవర్ లిఫ్టింగ్ పోటీలకి గుంటూరుని ప్రధాన కేంద్రంగా తయారు



చేస్తామని గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు మహబూబ్ సుభాని, సంధాని నేతలు పాల్గొన్నారు.

## సంతోషంగా పనిచేసే ముఖ్యమంత్రి దొరకడం ప్రజల అదృష్టం

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట, మహానాడు:**

నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురికి వైద్యసహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) నుంచి ఆర్థిక సహాయం అందించామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం తన నివాసంలో 21 మందికి రూ.23.25 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసి, మాట్లాడారు. ప్రజల సంతోషమే తన సంతోషంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని, ప్రజల గురించి, రాష్ట్రం గురించి ఇంతగొప్పగా ఆలోచించే నాయకుడు మనకు దొరకడం నిజంగా ఏపీ ప్రజల అదృష్టమన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఎవరూ దిగులు పడాల్సిన పనిలేదని, గత ప్రభుత్వంలో మాదిరి ఎవరూ ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఆస్తులు అమ్ముకోవడం.. అప్పులు చేయడం వంటివి కూటమి ప్రభుత్వంలో చేయాల్సిన



పనిలేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదా శివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమల రవి, జాలాది సుబ్బారావు, మురకొండ మల్లిబాబు తదితులున్నారు.



## ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్

● డొక్కా మాణిక్య వరప్రసాద్

**గుంటూరు, మహానాడు:** 1990వ దశాబ్దంలో భారతదేశ ఆర్థిక రంగాన్ని ప్రగతి బాట పట్టించిన దార్శనికుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కొనియాడారు. స్థానిక జన చైతన్య వేదిక మందిరంలో జరిగిన మన్మోహన్ సింగ్ సంస్మరణ సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. మాజీ మంత్రి ప్రసంగిస్తూ డాక్టర్ మన్మోహన్ సింగ్ విదేశీమారక ద్రవ్య నిల్వలు అట్టడుగు స్థాయికి చేరి ప్రపంచంలో అప్రతిష్టపాలు అవుతున్న సమయంలో ఆయన సంస్కరణలు భారత జాతి ఖ్యాతిని పెంచిందన్నారు.

మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అవార్డును అందించాలని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. ఢిల్లీలో డాక్టర్ మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని, వారి రచనలతో వారి ఉపన్యాసాలతో మంచి మ్యూజియంను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ ఆర్థిక నిపుణుడు ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ 1990లో 14 శాతం ఉన్న ద్రవ్యోల్బణాన్ని మన్మోహన్ సింగ్ ఆర్.బి.ఐ గవర్నర్ గా ఉంటూ ఆరు శాతానికి తగ్గించారన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ శాసన సభ్యుడు లింగం శెట్టి ఈశ్వరరావు, రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి. రామచంద్ర రాజు, తదితరులు ప్రసంగించారు. తొలుత భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒక నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

## పూలదండలు, బొకేలు, శాలువలు తేవద్దు

● విద్యార్థులకు అవసరమయ్యే సామగ్రిని తీసుకురండి

● నూతన సంవత్సర స్వాగతానికి పిలుపునిచ్చిన మంత్రి ఫరూక్

**అమరావతి, మహానాడు:**


ఆంగ్ల నామ నూతన సంవత్సర వేడుకల స్వాగతానికి తన వద్దకు వచ్చే నాయకులు, అనుచరులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికార యంత్రాంగానికి నిరాడంబరత్వంతో కూడిన ఫరూక్ ఇచ్చిన ఓ పిలుపు ఆకర్షిస్తోంది. నంద్యాలలో మంత్రి క్యాంపు కార్యాలయానికి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చేవారంతా ఖర్చుతో కూడుకున్న పూలదండలు, బొకేలు, ఖరీదైన స్వీట్లు, పండ్లు,శాలువలు తీసుకురావద్దని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. స్థోమత కలిగిన వారంతా విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు, పెన్నులు, పరీక్షల ప్యాడ్లు, స్కెచ్ పెన్నుల సెట్లు, పెన్సిల్లు, రబ్బర్లు లాంటివి డజన్లు డజన్లు గా సెట్లుగా తీసుకురావాలని సూచించారు. వీటిని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇంకా ఎవరైనా ఆర్థిక స్థోమత కలిగిన వారు కంప్యూటర్లు అందజేస్తే పేద విద్యార్థులకు అండగా నిలిచిన వారవుతారని, కొత్త సంవత్సరం వేళ దుబారా ఖర్చులకు పోరాదని మంత్రి ఫరూక్ సూచించారు.

**బాణసంచా పూర్తిగా నిషేధం**

జనవరి 1న నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయం రాజ్ థియేటర్ వద్ద టపాకాయలు కాల్చవద్దని టీడీపీ నాయ



కులు, కార్యకర్తలు, అనుచరులకు సూచించారు. భారత మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం వారం రోజులపాటు సంతాపదినాల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కొత్త సంవత్సరం మొదటి రోజున క్యాంపు కార్యాలయం వద్ద టపాకాయలు కాల్చడం, కేకులు కట్ చేసే కార్యక్రమాలు, పూలదండలు శాలువాలుతో సన్మానాలు పూర్తిగా చేయరాదని నిర్ణయించారు.




## తెలుగువారి గుండెల్లో టీడీపీ సజీవం

● ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం, మహానాడు:**

స్థానిక జెఎన్ రోడ్డులోని చెరుకూరి కల్యాణ మండపంలో రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం విస్తృత స్థాయి ఆత్మీయ–అభినందన సమావేశాన్ని రూరల్ శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ తెలుగుదేశం



పార్టీ(టీడీపీ) తెలుగువారి గుండెల్లో సజీవంగా ఉంటుందని, ప్రజల ఆకాంక్షల నుంచి పార్టీ పుట్టిందని తెలిపారు. ఆడబిడ్డలకు ఎన్టీఆర్ కల్పించిన ఆస్తి హక్కు దేశానికే దిక్సూచి అయ్యిందని తెలిపారు. టీడీపీకి కార్యకర్తలే బలం అని, వారందరి ఆశీస్సుల వల్లే ఇంతటి భారీ విజయాన్ని సాధించానని, ఎన్డీఏ కూటమి సభ్యుల సహకారం మరువలేనిదని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్,



రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, పార్టీ కడియం మండలం అధ్యక్షుడు వెలుగుబంటి రఘురాం, జిల్లా ఉపాధ్యక్షుడు మార్ని వాసుదేవ్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




## భార్యనే బియ్యం కేసులో నాని ఇరికించారు!

● టీడీపీ నేత బుద్ధా వెంకన్న విమర్శ

**విజయవాడ, మహానాడు:**

అసెంబ్లీ సాక్షిగా భువనేశ్వరి, బ్రహ్మణిలను వైసీపీ కుక్కలు మొరిగితే నాని మాట్లాడలేదు.. తప్పుగా అప్పుడు మా వైసీపీ నేతలు మాట్లాడారని నాని ఇప్పుడు కూడా లెంపలు వేసుకోవటం లేదు.. వంశీ, కొడాలి నాని లను నేను సంకర జాతి కుక్కలు అని గతంలో తిడితే పేర్ని నాని నా మీద కేసు పెట్టారు. చంద్రబాబు, లోకేష్, పవన్ పై సినిమా తీయటానికి వర్మ పేర్ని నానిని కలిసి చర్చ జరపటం వాస్తవం కాదా? అని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నేత బుద్ధా వెంకన్న ప్రశ్నించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. ఎవరినీ కించ పరిచే ఉద్దేశ్యం చంద్రబాబుకి ఉండదు.. అది ఆయన మనస్తత్వం. కట్టుకున్న భార్యను ఈ కేసులో పేర్ని నాని ఇరికించారు. భార్య మీద నిజంగా ప్రేమ ఉంటే పేర్ని నాని గొడౌన్ తన పేరు మీద పెట్టుకునే వారు. భువనేశ్వరి మీద మాట్లాడిన వంశీ, కొడాలి నానితో చెట్టాపట్టాల్ వేసుకుని పేర్ని నాని తిరిగారు. ఇప్పుడు మహిళల మీద ఇలా మాట్లాడతారా అంటూ మాటలు చెబుతున్నారు. పేర్ని నానిని ఎందుకు అరెస్టు చేయకుండా ఉంటారు? చట్టం తన పని తాను చేసుకు పోతుందని చెప్పిన నాని ఇపుడు అదే జరుగుతుంది తెలుసుకోవాలి.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ సోమవారం 30, డిసెంబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 30, డిసెంబర్ 2024



# ఓవర్సీస్‌లో బాద్‌షా

ఇండియన్ సినిమాలు గత కొన్నేళ్లుగా ఓవర్సీస్ లో భారీ కలెక్షన్స్ ని కొల్లగొడుతున్నాయి. భారీ కాన్వాస్ పై తెరకెక్కుతోన్న స్టార్ హీరోల సినిమాలకి ఓవర్సీస్ లో మంచి మార్కెట్ ఉంది. తెలుగు, హిందీ హీరోల ఆధిపత్యం ఎక్కువగా ఓవర్సీస్ మార్కెట్ లో కనిపిస్తోంది. భారీ బడ్జెట్ తో దర్శకులు మూవీస్ చేస్తూ హాలీవుడ్ స్టాండర్డ్స్ లో కథలని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరిస్తున్నారు. అందుకే ఓవర్సీస్ ఆడియన్స్ ఇండియన్ సినిమాలకి పట్టం కడుతున్నారు. భారీ కలెక్షన్స్ ఇస్తున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2' మూవీ ఓవర్సీస్ లో 29 మిలియన్ డాలర్స్ వరకు కలెక్ట్ చేసింది. ఈ ఏడాది రిలీజ్ అయిన సినిమాలలో ఓవర్సీస్ లో అత్యధిక వసూళ్ళని 'కల్కి 2898ఏడీ' అందుకుంది. ఈ చిత్రం లాంగ్ రన్ లో 31.6 మిలియన్ డాలర్స్ వసూళ్లు చేసింది. దీని తర్వాత స్థానంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2' మూవీ నిలిచింది. అయితే ఓవరాల్ గా ఇప్పటి వరకు వచ్చిన ఇండియన్ సినిమాలు చూసుకుంటే ఓవర్సీస్ బాక్సాఫీస్ బాద్ షా గా షారుఖ్ ఖాన్ నిలిచారు. ఆయన నుంచి చివరిగా వచ్చిన 'పఠాన్', 'జవాన్' సినిమాలు ఓవర్సీస్ మార్కెట్ లో 50 మిలియన్ డాలర్స్ కి దగ్గరగా కలెక్షన్స్ అందుకున్నాయి. తరువాత అత్యధిక కలెక్షన్స్ డార్లింగ్ ప్రభాస్, రాజమౌళి కాంబోలో వచ్చిన 'బాహుబలి 2' పేరు మీద ఉన్నాయి. ఈ సినిమాకి ఓవరాల్ గా 44 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ వచ్చాయి. నాలుగో స్థానంలో కూడా ప్రభాస్ ఉన్నారు. 'కల్కి' మూవీతో ఆయన ఓవర్సీస్ మార్కెట్ లో తన స్టామినా చూపించారు. టాప్ 5 లోకి 'పుష్ప 2' మూవీ దూసుకొచ్చింది. దీని తర్వాత 27 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ తో 'కేజీఎఫ్ చాప్టర్ 2' ఉంది. అయితే ఓవర్సీస్ మార్కెట్ లో ఇంపాక్ట్ క్రియేట్ చేయగలిగే హీరోలుగా షారుఖ్ ఖాన్, డార్లింగ్ ప్రభాస్ మాత్రమే ఉన్నారు. షారుఖ్ ఖాన్ ఇప్పటికే 50



మిలియన్ డాలర్స్ క్లబ్‌లో చేరి తనకి తిరుగులేదని ప్రూవ్ చేశారు. ఇక ప్రభాస్ కూడా నెక్స్ట్ రాబోయే సినిమాలతో 50 మిలియన్ డాలర్స్ క్లబ్ లో చేరడం ఖాయం అనుకుంటున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇదే క్రేజ్ ని కొనసాగిస్తే మాత్రం నెక్స్ట్ పొజిషన్ లో ఉంటాడని సినీ విశ్లేషకులు అంటున్నారు. జవాన్ – 48 మిలియన్ డాలర్స్ పఠాన్ – 46 మిలియన్ డాలర్స్ బాహుబలి 2 – 44 మిలియన్ డాలర్స్ కల్కి 2898ఏడీ – 31.6 మిలియన్ డాలర్స్ పుష్ప 2 ది రూల్ – 29 మిలియన్ డాలర్స్ కేజీఎఫ్ చాప్టర్ 2 – 27 మిలియన్ డాలర్స్

# అంజలి గేమ్ ఛేంజింగ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్' జనవరి 10న థియేటర్స్ లోకి రాబోతోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషనల్ యాక్టివిటీస్ నడుస్తున్నాయి. ఈ నెల ఆఖరున మూవీ ట్రైలర్ రిలీజ్ అవుతుందని టాక్ వినిపిస్తోంది. శంకర్ చాలా ప్రెస్టీజియస్ గా తీసుకొని ఈ సినిమా చేస్తున్నారు. కచ్చితంగా రామ్ చరణ్ కెరియర్ లోనే ఈ చిత్రం బెస్ట్ మూవీ అవుతుందని మేకర్స్ అంటున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ లో కనిపించబోతున్నాడు. తండ్రి కొడుకులుగా రెండు పాత్రలు అతను చేస్తోన్న సంగతి తెలిసిందే.

యంగ్ రామ్ చరణ్ క్యారెక్టర్ కి జోడీగా కియారా అద్వానీ కనిపించబోతోంది. అలాగే తండ్రి పాత్రకి జోడీగా అంజలి నటించింది. ఈ సినిమాలో ఆమె పాత్రని ఇప్పటి వరకు శంకర్ రివీల్ చేయలేదు. సాంగ్స్ అన్ని కూడా ఆల్ మోస్ట్ కియారా అద్వానీతో కలిసి యంగ్ రామ్ చరణ్ కి ఉన్నవిగానే చూపించారు. అయితే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో అంజలి, రామ్ చరణ్ పై ఒక సాంగ్ ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో అంజలి క్యారెక్టర్ చాలా స్పెషల్ గా ఉంటుందని ఇప్పటికే డైరెక్టర్ శంకర్ చెప్పారు. అందుకే ఆమె పాత్రని పూర్తిగా రివీల్ చేయకుండా సర్ప్రైజింగ్ గా ఉంచినట్లు వినిపిస్తోంది. సినిమాలో స్టోరీని మలుపు తిప్పే క్యారెక్టర్ లో అంజలి కనిపిస్తుందని అనుకుంటున్నారు. చాలా కాలం తర్వాత అంజలి తెలుగులో చేస్తోన్న పెద్ద సినిమా ఇదే కావడం విశేషం. సినిమాలలో ఆమె పాత్రలో ఏదో ప్రత్యేకత ఉంటేనే తప్ప అంజలి మూవీస్ సాధారణంగా ఒప్పుకోదు. శంకర్ కూడా తన సినిమాలలో హీరోయిన్స్ పాత్రలని చాలా బలంగా చూపిస్తాడు ఏదో గ్లామర్ పరంగా వచ్చిపోయే తరహాలో హీరోయిన్స్ ని శంకర్ ఎప్పుడు చూపించరు.

అలాగే 'గేమ్ చేంజర్' లో కూడా అంజలి పాత్రని చాలా బలంగా డిజైన్ చేశారనే టాక్ వినిపిస్తోంది. మూవీ కథలో అసలైన గేమ్ చేంజర్‌గా ఆమె ఉండబోతోందని అనుకుంటు న్నారు. అలాగే అంజలికి యూత్ లోనే కాకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ లో కూడా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అందుకే గేమ్ ఛేంజర్‌లో ఆమె పాత్రపై కూడా ఫ్యాన్స్ అంచనాలతో ఉంటారు.

# 'లైలా' వైబ్ ఏంథమ్ క్రేజీ మ్యూజికల్ రైడ్




మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా' వాలంటైన్ డే కానుకగా ఫిబ్రవరి 14, 2025న విడుదల కానుంది. ఈ చిత్రంలో విశ్వక్సేన్ అబ్బాయిగా, అమ్మాయిగా రెండు క్యారెక్టర్స్ పోషించి తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో, షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే స్ట్రయికింగ్ ఫస్ట్ లుక్ టైటిల్ పోస్టర్‌తో దృష్టిని ఆకర్షించింది. మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్‌స్టార్ట్ చేస్తూ, మేకర్స్ ఫస్ట్ సింగిల్ సోను మోడల్ వీడియో సాంగ్ విడుదల చేశారు. ఈ పాట విశ్వక్సేన్ పాత్ర, సోను మోడల్‌ను పరిచయం చేస్తుంది. అతని పర్సోనా పై ఒక గ్లింప్స్ అందిస్తుంది. ఇది సోను చార్మ్, తన ప్రత్యేక స్కిల్స్ తో అమ్మాయిల మనసులని ఎలా గెలుచుకుంటాడో హైలైట్ చేస్తుంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ట్యూన్ ఆకట్టుకునే బీట్‌లతో మెస్మరైజ్ చేస్తుంది. ఈ వైబ్ ఏంథమ్‌కి విశ్వక్సేన్ స్వయంగా లిరిక్స్ రాస్తూ ఫన్ నంబర్‌కు పర్శనల్ టచ్ జోడించారు. ఈ పాటను సింగర్స్ నారాయణ్ రవిశంకర్, రేష్మా శ్యామ్ ఎనర్జిటిక్ గా పాడారు.

# 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్

జైనీ క్రియేషన్స్ పతాకంపై మూలవిరాట్, పద్మ,రాజ్ కుమార్, స్వప్న నటీ నటులుగా "అమ్మ నీకు వందనం", "క్యాంపస్ అంప శయ్య", "ప్రణయ వీధుల్లో" వంటి సామాజిక, ప్రయోజనాత్మక సినిమాలు తీసిన ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో శ్రీమతి విజయలక్ష్మి



జైనీ నిర్మించిన చిత్రం 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్!.. డిసెంబర్ 23 న విడుదలైన ఈ చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడుతూ విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్న సందర్భంగా చిత్ర నిర్మాత శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణాకు చెందిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణ రావు జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమాను మేము ఎంతో దృఢ సంకల్పంతో రాత్రింబవళ్ళు కష్టపడి ఇష్టంగా నిర్మించడం జరిగింది.అయితే ఈ సినిమాను మేము వ్యాపార పరంగా కాకుండా కళాత్మకంగా సినిమా తీయడం జరిగింది. అందుకే ముందు భవిష్యత్ తరాలైన విద్యార్థులకు కాళోజి గారి చరిత్ర గురించి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు థియేటర్ లో ఉదయం ఆటను ఉచితంగా ప్రదర్శించడం జరిగింది. ఇందుకు విద్యార్థుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది . అయితే మేము అనుకున్న ప్రయత్నం ఫలించినందుకు చాలా సంతోషంగా ఉంది. చరిత్ర కలిగిన ఇలాంటి సినిమా కెరీర్ పరంగా నాకు మంచి గుర్తింపుగా భావిస్తున్నాను .ఇలాంటి మంచి సినిమాను నాకు ఇచ్చిన చిత్ర దర్శకుడు, నా శ్రీ వారు ప్రభాకర్ జైనీకి థాంక్యూ సో మచ్ అని అన్నారు.



# 2024లో కంటెంట్‌తో కోట్లు కొల్లగొట్టిన సినిమాలు

2024లో భారతీయ చిత్ర పరిశ్రమలో మలయాళ సినిమాల జోరు కనిపించింది. బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ తో మాలీవుడ్ ఇండస్ట్రీ కళకళలాడిపోయింది. ఓటీటీలోనే కాదు, థియేటర్లలోనూ సత్తా చాటగలమని మలయాళీ ఫిలిం మేకర్స్ ఈ ఏడాది ప్రూవ్ చేశారు. కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలనే సంచలనాలు సృష్టించారు. 500 కోట్లు, 1000 కోట్ల క్లబ్స్ లో చేరిన సినిమాలు లేవు కానీ, బాక్సాఫీస్ వద్ద అందర్నీ అవాక్కయ్యేలా చేసిన సినిమాలు న్నాయి. తక్కువ బడ్జెట్ లో మూవీస్ తీసి, ఎవరూ ఊహించని కలెక్షన్లు సాధించారు. ఈ సినిమాలు మలయాళంలో కాదు, తెలుగులోనూ మంచి ఆదరణ పొందడం విశేషం. "మంజుమ్మెల్ బాయ్స్" మూవీ మాలీవుడ్ ఇండస్ట్రీ రికార్డ్స్ అన్నీ చెరిపేసి సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. వాస్తవ సంఘటన స్ఫూర్తితో ఎస్. చిదంబరం తెరకెక్కించిన ఈ సర్వైవల్ థ్రిల్లర్.. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి కాసుల వర్షం కురిపించింది. కేవలం 20 కోట్ల బడ్జెట్ ఖర్చు పెట్టి తీస్తే, బాక్సాఫీసు వద్ద 240 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించి



సెన్సేషన్ సక్సెస్ అందుకుంది. దీంతో 200o కోట్ల గ్రాస్ వసూలు చేసిన మొట్టమొదటి మలయాళ చిత్రంగా చరిత్ర సృష్టించింది. తెలుగు, తమిళ భాషల్లోనూ ఈ సినిమాకి మంచి రెస్పాన్స్ వచ్చింది. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో నటించిన సర్వైవల్ డ్రామా "ది గోట్ లైఫ్ – ఆడు జీవితం" మంచి విజయం సాధించింది. వాస్తవ ఘటనల ఆధారంగా డైరెక్టర్ బ్లెస్సీ ఈ చిత్రాన్ని తీశారు. పూర్తిగా ఎడారిలో తీసిన తొలి భారతీయ చిత్రం ఇది. దీని కోసం దాదాపు 15 ఏళ్లు కష్టపడ్డారు. దానికి తగ్గ ఫలితాన్ని అందుకున్నారు. ఈ మూవీ 160 కోట్లను రాబట్టింది. అలానే ఫహద్ ఫాజిల్ నటించిన "ఆవేశం" సినిమాకి ఆడియన్స్ ఫిదా అయ్యారు. మలయాళంలో మాత్రమే విడుదలైన ఈ మూవీ.. బాక్సాఫీస్ వద్ద 150 కోట్లకు పైగా కలెక్షన్స్ తెచ్చుకుంది. యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన "ప్రేమలు" మూవీ ఊహించని విజయాన్ని సాధించింది. కేవలం 3 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం 135 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. హైదరాబాద్ నేపథ్యంలో జరిగే స్టోరీ






కావడంతో, తెలుగు ఆడియన్స్ కూడా బాగా కనెక్ట్ అయ్యారు. దీంతో టాలీవుడ్ లో ఆల్ టైం హయ్యెస్ట్ కలెక్షన్స్ రాబట్టిన మలయాళ డబ్బింగ్ మూవీగా నిలిచింది. టొవినో థామస్ నటించిన "ఏఆర్ఎం" సినిమా 100 కోట్ల క్లబ్ లో చేరింది. పృథ్వీరాజ్ సుకుమార్, బాసిల్ కలిసి నటించిన "గురువాయిర్ అంబలనడయిల్" సినిమా కోసం 15 కోట్లు ఖర్చు చేస్తే.. బాక్సాఫీస్ దగ్గర 90 కోట్లు కలెక్ట్ చేసినట్లుగా అంచనా వేయబడింది. మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన "భ్రమయుగం" చిత్రం 85 కోట్ల వరకూ వసూలు చేసింది. ఇది పూర్తిగా బ్లాక్ అండ్ వైట్ ఫార్మాట్‌లో తీసిన సినిమా కావడం విశేషం. ఇక "వర్షంగళ్కు శేషం" చిత్రం 80 కోట్లు సాధిస్తే... 7 కోట్లతో తీసిన "కిష్కింధ కాండమ్" మూవీ 75 కోట్లు కొల్లగొట్టింది. మమ్ముట్టి నటించిన "టర్బో" చిత్రం 70 కోట్ల వరకూ వసూలు చేయగలిగింది. జయరామ్, మమ్ముట్టి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన "అబ్రహం ఓజ్లర్" మూవీ బాక్సాఫీస్ వద్ద 40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. టొవినో థామస్ హీరోగా 8 కోట్లతో తీసిన "అన్వేషిప్పిమ్ కండెతుమ్" చిత్రం 40 కోట్లకు పైగా వసూలు చేసింది. లేటెస్టుగా బాక్సాఫీస్ బరిలో దిగిన ఉన్ని ముకుందన్ "మార్కో" సంచలన విజయం దిశగా దూసుకుపోతోంది. ఇప్పటికే 6 రోజుల్లోనే 60 కోట్ల గ్రాస్ రాబట్టింది. త్వరలోనే 100 కోట్ల క్లబ్ లో చేయబోతోంది. ఇలా 2024లో మలయాళ ఇండస్ట్రీ నుంచి అనేక బ్లాక్ బస్టర్ సినిమాలు వచ్చాయి.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144